RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY | తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 91 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | గురువారం, సెప్టెంబర్, 25, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/-

MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 91 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Thursday, September, 25, 2025 | PAGES : 8 RS : 4 /-



## మహిళలకు మోడీ మరో గిఫ్ట్

న్యూఢిల్లీ, : దేవి నవరాత్రి పండుగ సందర్భంగా కేంద్రం మహిళలకు ఒక ముఖ్యమైన బహుమతిని ప్రక టించింది. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద 25 లక్షల అదనపు ఉచిత గ్యాస్ కనెక్షన్లను ఆమోదించింది. ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ఉజ్వల యోజన లబ్ధిదారుల సంఖ్య 105.8 మిలియన్లకు చేరుకుంటుందని పెట్రోలియం ? సహజ వాయువు మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఈ పథకం కింద 2.5 మిలియన్ల డిపాజిట్ రహిత కనెక్షన్ల కోసం ప్రభుత్వం మొత్తం రూ.676 కోట్ల ఖర్చును ఆమోదించింది.




## గ్రూప్-1 విజేతలకు ఊరట

- పునఃమూల్యాంకన ఆదేశాలపై స్టే
- సింగిల్ జడ్జి ఉత్తర్వులు రద్దు చేసిన ధర్మాసనం
- అక్టోబర్ 16కు విచారణ వాయిదా

**హైదరాబాద్, తెలంగాణ దిశ :** గ్రూప్-1 పరీక్షలను రద్దు చేయాలని సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు స్టే విధించింది. ఈ అంశంలో టీజీపీఎస్సీకి హైకోర్టులో ఊరట లభించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించింది. గ్రూప్-1 నియామకా లు చేపట్టుకోవచ్చని స్పష్టం చేసింది. అనంతరం తదు పరి విచారణను వచ్చేనెల 16కి వాయిదా వేసింది. గ్రూప్-1 తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్స్ ను రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ తీర్పు వెలువ రించింది. మెయిన్స్ జవాబు పత్రాలను 8 నెలల్లో పునఃమూల్యాంకనం చేయించాలని.. లేదంటే పరీక్షల ను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పుపై టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసింది. దీనిపై హైకోర్టులో బుధవారం విచా రణ జరిగింది. పిటిషన్ విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిం చారు. తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. మెయిన్స్ పత్రా లను పునఃమూల్యాంకనం చేయాలని ఆదేశించింది. 8 నెలల్లోపు చేయకపోతే మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని స్పష్టం చేసింది. 2011లో గ్రూప్-1 నిర్వహించారు. ఆ తర్వాత 2022లో నిర్వహిస్తే సుప్రీంకోర్టు రద్దు చేసింది. 14 ఏళ్ల తర్వాత గ్రూప్-1 నియామకాలు జరుగుతున్నాయి. ఈ సమయంలో పక్రియను సింగిల్ బెంచ్ రద్దు చేసింది.



## ఉక్రెయిన్‌పై మాట మార్చిన ట్రంప్

- రష్యాతో పోరాడి ఉక్రెయిన్ గెలవగలదన్న ట్రంప్

వాషింగ్టన్: రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన వైఖరిని అనూహ్యంగా మార్చుకున్నారు. ఇన్నాళ్లు సంధి వైపు మొగ్గుచూపిన ఆయన, ఇప్పుడు ఉక్రెయిన్ ఈ యుద్ధంలో పోరాడి తన పూర్తి భూభాగాన్ని తిరిగి గెలుచుకోగలదని సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఐరోపా సమాఖ్య (ఈయూ) మద్దతుతో ఇది సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. మంగళవారం తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' లో ట్రంప్ ఒక పోస్ట్ పెట్టారు. "ఉక్రెయిన్/రష్యా సైనిక, ఆర్థిక పరిస్థితిని పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాత నాకు ఒకటి స్పష్టమైంది. ఐరోపా సమాఖ్య మద్దతుతో ఉక్రెయిన్ పోరాడి తన దేశాన్ని అసలు స్వరూపంలో తిరిగి గెలుచుకునే స్థితిలో ఉంది. సమయం, సహనం, ఐరోపా ఆర్థిక మద్దతు ఉంటే యుద్ధం ప్రారంభానికి ముందున్న సరిహద్దులను ఉక్రెయిన్ తిరిగి పొందగలదు. ఎందుకు పొందలేదు?" అని ఆయన ప్రశ్నించారు.

## నేడు బీహార్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం



పాట్నా : నేడు బీహార్ రాజధాని పాట్నాలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరుగుతుంది. త్వరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ సమావేశంలో ఎన్నికల వ్యూహాలకు సంబంధించి కాంగ్రెస్ చర్చించనున్నట్లు తెలుస్తోంది. నేడు బీహార్‌లోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం సదాఖత్ ఆశ్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జాతీయ జెండాను ఎగురవేసి.. సమావేశాల్ని ప్రారంభిం చారు. ఈ సమావేశానికికాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ, కె.సి వేణుగోపాల్, పవన్ ఖేరా, ఛత్తీసగఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బాఘేల్, బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాజేష్ రామ్, బీహార్ కాంగ్రెస్ ఇంఛార్జ్ కృష్ణా అల్లవరు, కాంగ్రెస్ శాసనసభాపక్షనేత షకీల్ అహ్మద్‌ఖాన్‌లతోపాటు పలువురు కాంగ్రెస్ నేతలు హాజరయ్యారు.



## బిజెపి క్రమంగా బలపడుతోంది

- అన్ని ఎన్నికల్లోనూ విజయం సాధిస్తాం
- జూబ్లీహిల్స్ ఎన్నికల్లోనూ మనదే విజయం
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు

**హైదరాబాద్, తెలంగాణ దిశ :** తెలంగాణలో బీజేపీ క్రమంగా ఎదుగుతోందని, ఒకప్పుడు గ్రామాల్లో ఒకటి రెండు ఓట్లు వచ్చిన చోట ఇప్పుడు వందల సంఖ్యలో ఓట్లు వస్తున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీని గుర్తించా రని, గెలుపు చూస్తున్నామని తెలిపా రు. భవిష్యత్‌లో వచ్చే అన్ని ఎన్నికల ను గెలువడంతో పాటు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించ బోతున్నామని భరోసా ఇచ్చారు. మోడీ పాలన, బిజెపి పనితీరు ఇందుకు నిదర్శనమని అన్నారు. రామచందర్ రావు అధ్యక్షతన బీజేపీ ఆఫీస్ బేరర్స్ మొదటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పలు కీలక అంశాలను ప్రస్తావించా రు. ఇందులో భాగంగా.. తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ ఇచ్చారని కాంగ్రెస్, కేసీఆర్ తెచ్చారని బీఆర్ఎస్ చెబుతున్నాయని.. కానీ, పార్లమెంట్‌లో బిల్లుకు బీజేపీ మద్దతు ఇవ్వడం వల్లే తెలంగాణ వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఉద్యమ సమయంలో ఆత్మహత్యలకు కాంగ్రెస్ కారణమని ఆరోపించారు. గత పదేళ్లుగా పాలకులు మాటలతో మభ్యపెట్టారని, కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క డిక్లరేషన్ కూడా అమలు కాలేదని విమర్శించారు.



## వారిని నేను ఆహ్వానిస్తున్నా

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్, తెలంగాణ దిశ :** సామాజిక తెలంగాణ కోసం పని చేసేవారిని ఆహ్వాని స్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఈరోజు ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేందుకు మనమందరం ఐక్యంగా పోరాడి విజయం సాధించామని గుర్తు చేశారు. తదుపరి లక్ష్యమైన సామాజిక తెలంగాణను సాధించే దిశగా మనమందరం కలిసి ముందుకు సాగుదామని ఆమె పిలుపునిచ్చారు. ఆత్మగౌరవంతో కూడిన తెలంగాణ కోసం పాటుపడదా మని కవిత అన్నారు. పునరేకీకరణ కోసం ఐక్యంగా పోరాటం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పేదల పక్షాన నిలబడి తాము పోరాడుతామని ఆమె స్పష్టం చేశారు.



## మావోయిస్టుల అగ్ర నాయకత్వమే.. టార్గెట్

### కశ్మీర్ నుంచి దండకారణ్యానికి బలగాలు!

- మావోయిస్టులపై తుది పోరుకు సిద్ధమైన కేంద్ర ప్రభుత్వం
- మధ్యభారతానికి భారీగా అదనపు బలగాల తరలింపు
- వచ్చే మార్చి 31 నాటికి మావోయిస్టు రహిత భారత్ లక్ష్యం
- కీలక నేతలే టార్గెట్‌గా భద్రతా బలగాల ఆపరేషన్
- మావోయిస్టుల కాల్పుల విరమణ ప్రతిపాదనను తిరస్కరించిన బలగాలు
- సీనియర్ నేతల మరణంతో మావోల ఆత్మరక్షణ వ్యూహం

ఢిల్లీ,:మావోయిస్టుల ప్రాబల్యాన్ని దేశం నుంచి పూర్తిగా తుడిచిపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తుది పోరాటానికి సిద్ధమైంది. ఇందులో భాగంగా మధ్యభారతంలోని మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలకు భారీగా అదనపు బలగాలను తరలించాలని నిర్ణయించింది. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి 'మావోయిస్టు రహిత భారత్' లక్ష్యాన్ని చేరుకోవడమే ధ్యేయంగా ఈ నిర్ణయాత్మక చర్యలకు ఉపక్రమించింది. ఇటీవల అమర్‌నాథ్ యాత్ర భద్రత కోసం జమ్మూకశ్మీర్‌లో మోహరించిన కేంద్ర పోలీస్ సాయుధ బలగాల్లో (సీఏపీఎఫ్) సుమారు 80 శాతం దళాలను ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, ఒడిశా, మహారాష్ట్రలకు పంపనున్నారు. రాబోయే కొన్ని వారాల్లో ఈ బలగాలు రెడ్ జోన్‌కు చేరుకుంటాయని సీఏపీఎఫ్‌లోని సీనియర్ అధికార వర్గాలు ధ్రువీకరించాయి. మావోయిస్టు అగ్ర నాయకత్వాన్ని భౌతికంగా నిర్వీర్యం చేయడం, వారి అధీనంలో ఉన్న ప్రాంతాలను స్వాధీనం చేసుకోవడమే లక్ష్యంగా ఈ ఆపరేషన్ కొనసాగుతుందని ఆ వర్గాలు స్పష్టం చేశాయి.



## కృష్ణా జలాలపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

- ఉత్తమ్, రేవంత్ మాటలకు పొలికేది
- చెరో మాట మాట్లాడుతూ పోతే ఎలా
- ఆల్మట్టి ఎత్తుపై ఎందుకు స్పందించరు
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్, తెలంగాణ దిశ :** కృష్ణా జలాల వాటపై సీఎం రేవంత్ రెడ్డి ఒక మాట, నీటి పారు దల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో మాట మాట్లాడుతున్నారని హరీశ్ రావు మండిపడ్డారు. కృష్ణా జలాల విషయంలో పూట పూటకో మాట, ఘడియ ఘడియకో లెక్క ఉందన్నారు. 299 టీఎంసీ కృష్ణా జలాల్లో వాటా ఒప్పుకొని తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే. చారిత్రక తప్పిదం చేసింది మీరు, తెలంగాణ సాగు నీటి రంగం చరిత్రలో ద్రోహులు మీరు. సమ్మక్క సాగర్ పూర్తి చేసింది బీఆర్ఎస్, డబ్బా ప్రచారం చేసుకుంటున్నది కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు చెరిగారు. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని హరీశ్‌రావు విమర్శించారు. ఒకవైపు చంద్రబాబుకు భయపడి బనకచర్లపై మౌనం వహించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఉందని ఆలమట్టి ఎత్తుపై మౌనం వహిస్తున్నారని నిలదీశారు.

# గాంధీభవన్ లో అంబరాన్నింటిన బతుకమ్మ సంబరాలు

## - మహిళల ఐక్యతకు, ఆనందానికి బతుకమ్మ నిలువెత్తు నిదర్శనం...
## - మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు







**హైదరాబాద్, సెప్టెంబర్ 24, (తెలంగాణ దిశ) :** మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం గాంధీ భవన్ ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలు అంబరాన్ని అంటాయి. తొలుత బతుకమ్మలో ప్రతిష్ఠించిన గౌరమ్మకు పసుపు, కుంకుమ నైవేధ్యాలతోపాటు కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిసిసి మాజీ అధ్యక్షులు, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల కల్పన సంస్థ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత,ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి, సదాలక్ష్మి, ఇందిరారావు, నీలం పద్మ తదితరులతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతరావు మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి ఇంటిని పూలతో నింపి.. మహిళ




గుండెల్లో గర్వాన్ని, ఆనందాన్ని కలిగించే పండుగ బతుకమ్మ అని అన్నారు. భాద్రపద మాసంలో మొదలై తొమ్మిది రోజుల పాటు సాగే ఈ వేడుక తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. రంగు రంగుల పూలతో, ఆటా పాటలతో మహిళలు అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగను నిర్వహిస్తారని అన్నారు. ప్రకృతికి, స్త్రీ తత్వానికి ప్రతీకైన ఈ బతుకమ్మ పండుగలో భాగంగా గౌరమ్మను భక్తి శ్రద్ధలతో పూజిస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక గుర్తింపుకు బతుకమ్మ ప్రతీక అని అన్నారు. బతుకమ్మ పండుగలో వివిధ రకాల పూలను తంగేడు, గునుగు, చామంతి, బంతి పువ్వులను పేర్చి బతుకమ్మను తయారు చేస్తారని, తొమ్మిది రోజులపాటు ప్రతి రోజు గౌరమ్మకు ప్రత్యేక నైవేధ్యాలు సమర్పిస్తారని అన్నారు. మహిళల ఐక్యతకు, ఆనందానికి బతుకమ్మ నిలువెత్తు నిదర్శనమన్నారు. మహిళల ఆనందం, ఆధ్యాత్మికత, సాంస్కృతిక వైభవం కలిసిన ఈ పండుగ తెలంగాణలో వారసత్వంగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా కమిటీల సభ్యులు పాల్గొన్నారు.



# స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

## - పాల్గొన్న క్రీడా శాఖ మంత్రి సతీమణి వాకిటి లలితా శ్రీహరి
## - పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళా ఉద్యోగినిలు కోచులు








**హైదరాబాద్, సెప్టెంబర్ 24, (తెలంగాణ దిశ) :**తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి సతీమణి వాకిటి లలితా శ్రీహరి అన్నారు. బుధవారం తెలంగాణ క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఎల్ బి ఇండోర్ స్టేడియంలో జరిగిన బతుకమ్మ పండుగ ఉత్సవాల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయష్ రంజన్ సతీమణి డాక్టర్ రుచి జయేష్ రంజన్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి సతీమణి హర్షశ్రీ శివసేన రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి సోనీ బాలాదేవితో కలిసి బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండగ నుంచి సంప్రదాయం, ఆచారాలు, సంస్కృతి, పండుగలు, పూర్వీకులు ఇచ్చిన సాంస్కృతిక వారసత్వం నేర్చుకోవాల్సి ఉందన్నారు.

స్పోర్ట్స్ అథారిటీ మహిళా ఉద్యోగినిలు స్పోర్ట్స్ అథారిటీ ఉద్యోగుల కుటుంబ సభ్యులు, క్రీడాకారిణిలు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇంత ఉత్సాహంగా బతుకమ్మ పండుగ జరగడం, చిన్న పెద్ద హెూదా తేడా లేకుండా అందరూ ఇందులో భాగస్వామ్యం అయ్యారు.

## పిఎస్ రావునగర్ లేక్ వ్యూలో అంగరంగ వైభవంగా
# దుర్గామాత ఉత్సవాలు



**దమ్మాయిగూడ, సెప్టెంబర్ 24, (తెలంగాణ దిశ):**
దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని పిఎస్ రావునగర్ లేక్ వ్యూ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గామాత ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. 13వ సంవత్సరం దుర్గామాత ఉత్సవాలలో భాగంగా బుధవారం అన్నపూర్ణాదేవి అలంకారంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా యువతి యువకులు భవానీ మాలలు ధరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. అమ్మవారిని గురువారం కాత్యాయిని దేవిగా, శుక్రవారం శ్రీ మహాలక్ష్మి దేవిగా, శనివారం శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి, ఆదివారం శ్రీ మహా చండీ దేవిగా, సోమవారం శ్రీ సరస్వతీ దేవిగా, మంగళవారం శ్రీ దుర్గాదేవిగా, బుధవారం శ్రీ మహిషాసుర మర్దిని దేవిగా, గురువారం శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణలో అమ్మవారిని పూజిస్తామని నిర్వాహకులు తెలిపారు.

ప్రతి రోజు ప్రత్యేక వస్త్రాలతో పాటు అమ్మవారికి ప్రత్యేక నైవేధ్యాలు సమర్పిస్తామని అన్నారు. పూజా కార్యక్రమాలలో కమిటీ సభ్యులు శ్యాంసుందర్, రాణి, సందీప్ సింగ్, సుధా ఠాకూర్, శాంతిరెడ్డి, లక్ష్మి, పుష్పమ్మ, జ్యోతి సుమన్, గణేష్ కుమార్, భాగ్యలక్ష్మి, మీనాక్షి, గురు భావనీ వినయ్, నవీన్, శేఖర్, శ్రీకాంత్, సందీప్, చంటీ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి అమ్మవారికి
# ప్రత్యేక పూజలు...





**కుషాయిగూడ,సెప్టెంబర్ 24, (తెలంగాణ దిశ):**చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ పరిధిలోని నాగార్జున నగర్ కాలనీ ఫేస్ వన్ లో మహా గౌరీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మూడవరోజు అన్నపూర్ణ దేవి అవతారంలో విశేష పూజలందుకున్నారు. ఈ పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా చర్లపల్లి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్, సీనియర్ పాత్రికేయులు మెరుగు చంద్రమోహన్, శనిగరంఅశోక్, బి. చంద్రమౌళి, యావాపురం రవి, సుధాకర్ లు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అమ్మవారి వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నరసింహారెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్, రామ్మూర్తి, చారి, పరశురాం, రమేష్, రాందాస్, వెంకటేష్, వినయ్, సంతోష్, సాయి, రేవంత్, మాదేశ్, శీను, మహా గౌరి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గజలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు





**కుషాయిగూడ, సెప్టెంబర్ 24, (తెలంగాణ దిశ) :**కుషాయిగూడలోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానంఅంగరంగ వైభవంగా జరుగుతున్న దేవి శరన్నవరాత్రి దసరా ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు కుషాయిగూడలో కొలువైన శ్రీ పద్మావతి అమ్మవారు గజలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అలంకరణ కర్త ఎవిఎస్ఎన్ రియల్టర్స్ సంస్థ అధినేత, ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ పల్లె సురేందర్ రెడ్డి, సమిత దంపతులు ఈ సందర్భంగా ఆలయంలో జరగుతున్న అభివృద్ధి పనుల కోసం తమ వంతుగా రూ. 50 వేల విరాళాన్ని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మఠం వీరేషంకు అందచేసారు. ఈ కార్యక్రమంలోఆలయ మాజీ ధర్మకర్తలు మాదిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, కోమిరెల్లి సుధాకర్ రెడ్డి, వట్టికూటి లక్ష్మీనారాయణ, నిమ్మ పద్మ ఆలయ అర్చకులు బిటుకూరి లక్ష్మణాచారి, కలకోట వెంకట రమణచార్యులు, ఆరుట్ల నారాయణచార్యులు, వేణుగోపాలచార్యులు, గుంటూరు శ్రీనివాస్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

### గ్రేట్ అమెరికానా.. గ్రేవ్ అమెరికానా..?

మేక్ అమెరికా గ్రేట్ అగైన్' నినాదంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై భారీగా ప్రతీకార సుంకాలు విధిస్తున్నారు. తమ దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చుకోవాలని చూస్తున్నారు. ఎవడేమైపోతే నాటకేంటి అనుకుంటూ.. మిత్ర దేశాలను శత్రువుగా మార్చుకుంటున్నారు. ఇప్పటికే భారత్, చైనా వంటి దేశాల నుంచి దిగుమతులపై 25 శాతం వరకు సుంకాలు విధించారు. అయితే, ఈ ధోరణి అమెరికా ఆర్థిక వ్యవస్థపై విపరీత పరిణామాలను కలిగించే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ సుంకాలు అమెరికా స్టాక్ మార్కెట్లను దెబ్బతీసిన దాఖలాలు ఇప్పటికే కనిపించాయి, దీర్ఘకాలంలో ఇవి ఆర్థిక సంక్షోభానికి దారితీసే ప్రమాదం ఉంది. 25 శాతం సుంకాలు విధించడం వల్ల దిగుమతి వస్తువుల ధరలు గణనీయంగా పెరుగుతాయి, దీని ఫలితంగా అమెరికాలో ద్రవ్యోల్బణం స్వల్పకాలంలో 2.4 శాతం, దీర్ఘకాలంలో 1.2 శాతం పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ ధరల పెరుగుదల సామాన్య అమెరికన్లపై ఏడాదికి సుమారు రూ. 2 లక్షల అదనపు ఖర్చును మోపుతుంది. దిగుమతులు తగ్గినప్పటికీ, అమెరికా సొంతంగా ఈ వస్తువులను ఉత్పత్తి చేయలేకపోతే, అధిక ధరలకు దిగుమతులు చేసుకోవడం తప్పనిసరి అవుతుంది. ఈ భారం అమెరికా వినియోగదారులపైనే పడుతుంది, జేపీమోర్గాన్‌చేజ్ ఇన్‌స్టిట్యూట్ అంచనా ప్రకారం, ఈ సుంకాల వల్ల అమెరికా కంపెనీలపై సుమారు రూ. 7 లక్షల కోట్ల భారం పడవచ్చు. ఈ ఒత్తిడిని తట్టుకోవడానికి కంపెనీలు రెండు మార్గాలను ఎంచుకోవచ్చు. ఒకటి, వస్తువుల ధరలను పెంచడం.. రెండు, లాభాలను తగ్గించుకోవడం. ధరలు పెంచితే, వినియోగదారులపై భారం మరింత పెరుగుతుంది, లాభాలు తగ్గితే, కంపెనీల ఆర్థిక స్థిరత్వం దెబ్బతింటుంది. ఈ రెండు పరిస్థితులు అమెరికా ఆర్థిక వృద్ధిపై ప్రతికూల ప్రభావితం చూపుతాయి. ట్రంప్ సుంకాలకు ప్రతిగా ఇతర దేశాలు కూడా అమెరికాపై ప్రతీకార సుంకాలు విధించే అవకాశం ఉంది. ఇది అమెరికా ఎగుమతులను తగ్గించి, ఆర్థిక వ్యవస్థలో కీలక రంగాలను బలహీనపరుస్తుంది. నిపుణుల అంచనా ప్రకారం, అంతర్జాతీయ వాణిజ్యం 50 శాతం వరకు క్షీణించవచ్చు. అమెరికా ఎగుమతులు తగ్గడం వల్ల ఉపాధి అవకాశాలు, ఆర్థిక ఉత్పత్తి, మొత్తం జీడీపీపై తీవ్రమైన ప్రభావం పడుతుంది. ఈ వాణిజ్య యుద్ధం అమెరికా ఆర్థిక వ్యవస్థను మరింత ఒత్తిడిలోకి నెట్టవచ్చు. సుంకాల వల్ల జీడీపీ తగ్గడం, ద్రవ్యోల్బణం పెరగడం వల్ల అమెరికన్ డాలర్ విలువ బలహీనపడే అవకాశం ఉంది. కొందరు నిపుణులు డాలర్ విలువ 50 శాతం వరకు తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంలో బ్రిక్స్ దేశాలు (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా) స్వంత వాణిజ్య కరెన్సీని అభివృద్ధి చేసే అవకాశం ఉంది, ఇది డాలర్‌ను ప్రపంచ రిజర్వ్ కరెన్సీగా ఉన్న స్థానం నుంచి దిగజార్చవచ్చు. ఇది అమెరికా ఆర్థిక వ్యవస్థకు దీర్ఘకాలిక నష్టం కలిగిస్తుంది. దీంతో గ్రేట్ అమెరికా కాస్త గ్రేవ్(శ్మశానం) అమెరికాగా మారే ప్రమాదం ఉంది అమెరికా అధ్యక్షుడు.. ప్రస్తుత అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ తన అసహనం మరోసారి చూపించారు. భారత్‌పై ఇప్పటికే విధించిన 25 శాతం దిగుమతి సుంకాలను రెట్టింపు చేస్తూ.. వాటిని 50 శాతానికి పెంచనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఈ ప్రకటన భారత్‌కు ఆర్థికంగా భారీ షాక్‌గా మారనుంది. వైట్‌హౌస్‌కు చెందిన వర్గాల ప్రకారం.. రష్యా నుంచి భారత్ భారీగా చమురు దిగుమతి చేస్తోందన్న కారణంతో ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అమెరికా విధించిన ఆంక్షలను పక్కనబెట్టి, భారత్ రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తోందన్నదే ప్రధాన కారణంగా పేర్కొంటున్నారు. భారతీయ ఉత్పత్తులపై 50 శాతం దిగుమతి సుంకం విధిస్తే.. టెక్స్‌టైల్, ఆటోపార్ట్స్, కెమికల్స్, స్టీల్, ఫార్మాస్యూటికల్స్ వంటి రంగాలు తీవ్రంగా ప్రభావితమవుతాయి. ఇప్పటికే అమెరికా మార్కెట్‌లో పోటీ పెరుగుతున్న నేపథ్యంలో, ఈ సుంకం పెంపుతో భారత దిగుమతులు మరింత ధర పెరిగి, వినియోగదారులకు దూరమవుతాయి. ట్రంప్ నిర్ణయం అంతర్జాతీయ రాజకీయ వర్గాల్లో కూడా చర్చనీయాంశంగా మారింది. రష్యా?ఉక్రెయిన్ యుద్ధంతో ఇప్పటికే ప్రపంచ వాణిజ్యంలో గందరగోళం నెలకొన్న సమయంలో, భారత్‌పై ఈ విధమైన ఆర్థిక ఒత్తిడిని పెంచడం ప్రస్తుత పరిణామాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించి అధికారికంగా భారత ప్రభుత్వం నుంచి స్పందన ఇంకా రాలేదు. అయితే గతంలో కూడా ఇలాంటి పరిస్థితుల్లో భారత్ సంయమనం పాటిస్తూ వ్యూహాత్మకంగా వ్యవహరించిన సందర్భాలున్నాయి. తాజా నిర్ణయం నేపథ్యంలో కూడా కేంద్రం ఆర్థిక, విదేశాంగ శాఖలు తగిన చర్యలు తీసుకుంటాయని భావిస్తున్నారు. ట్రంప్ మరోసారి తన 'అమెరికా ఫస్ట్' విధానాన్ని పదిమార్లు బలంగా వెల్లడించారు. అయితే ప్రపంచ మిత్ర దేశాలతో సంబంధాలు పాడుచేయడం ఎంతవరకు సరైన విధానమో అనేది ప్రశ్నార్థకంగా మారింది. భారత్‌పై పెరిగిన ఈ సుంక భారం.. రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలకు గండికొడతుందా? లేక భారత్ వ్యూహాత్మకంగా దీన్ని అధిగమిస్తుందా? అన్నది చూడాల్సి ఉంది.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

**- కలెక్టరేట్ లో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు - మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**







**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 24, (తెలంగాణ దిశ) :**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉందన్నారు. బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలో తహాసీల్దార్ల యూనియన్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. నాలుగవ రోజున బుధవారం నాన బియ్యం బతుకమ్మను తయారు చేసి బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు రంగు రంగుల పూలతో, ఆటా పాటలతో మహిళలు అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగను నిర్వహిస్తారని అన్నారు. ప్రకృతికి, స్త్రీతత్వానికి ప్రతీకైన ఈ బతుకమ్మ పండుగలో భాగంగా గౌరమ్మను భక్తి శ్రద్ధలతో పూజిస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక గుర్తింపుకు బతుకమ్మ ప్రతీక అని అన్నారు.

బతుకమ్మ పండుగలో వివిధ రకాల పూలను తంగేడు, గునుగు, చామంతి, బంతి పువ్వులను పేర్చి బతుకమ్మను తయారు చేస్తారని, తొమ్మిది రోజులపాటు ప్రతి రోజు గౌరమ్మకు ప్రత్యేక నైవేద్యాలు సమర్పిస్తారని అన్నారు. బతుకమ్మ మహిళల ఐక్యతకు, ఆనందానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. మహిళల ఆనందం, ఆధ్యాత్మికత, సాంస్కృతిక వైభవం కలిసిన ఈ పండుగ తెలంగాణలో వారసత్వంగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, ఎస్ డిసిఎల్ సూపరింటెండెంట్ మాలతితో పాటు తహసిల్దార్ లందరూ తదితరులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..



## - మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22, (తెలంగాణ దిశ) :**ఇటీవల అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన పలువురికి బుధవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పంపిణీ చేశారు. ఇందులో భాగంగా నియోజకవర్గానికి చెందిన కుంచపు లక్ష్మి, ఎర్రోళ్ళ ఈశ్వరమ్మ, బి. మల్లేశ్వరి, ఎం. రవి కుమార్ గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి రూ. 2.10 లక్షల విలువ చేసే సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సిఎంఆర్ఆఫ్ నిరుపేదలకు అండగా మారిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అలాగే మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రజాపాలనలో పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యానికైన ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి, మహమ్మద్ చాంద్ పాషా, సంజీవ్, రవి గుప్తా, చోటు, నరేంద్ర సింగ్, నాయక్, రఘు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆజాద్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా దుర్గామాత ఉత్సవాలు





డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ పజమ్మిగడ్డ బిజెఆర్ కాలనీలో ఆజాద్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గామాత ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. చిత్తారి ముదిరాజ్ ఆధ్వర్యంలో 21వ సంవత్సరం నెలకొల్పిన అమ్మ వారి మందిరాన్ని బుధవారం పలువురు ప్రముఖులు సందర్శించి అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నీరు కొండ సతీష్ బాబు, మర్రి మోహన్ రెడ్డి, కన్నెబోయిన రమేష్ యాదవ్, ఏనుగు సీతారాంరెడ్డి, ఏనుగు మంజులరెడ్డి, కిరణ్ కుంటల, భవానీలు తదితరులు పాల్గొన్నారు.

– (ఏఎస్ రావునగర్, తెలంగాణ దిశ)

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



అనారోగ్యంతో చికిత్స చేయించుకున్న నాగారంకు చెందిన ఎలిమినేటి రంగారెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 60 వేల చెక్కు ను మాజీ కౌన్సిలర్లు మాదిరెడ్డి వెంకటరెడ్డి, సుమిత్ర సురేష్ చేతుల మీదుగా బుధవారం అందజేశారు.

– (నాగారం, తెలంగాణ దిశ)

## కుషాయిగూడ డిపో మేనేజర్ గా వేణుగోపాల్



కుషాయిగూడ డిపో మేనేజర్ గా వి. వేణుగోపాల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు డిపో మేనేజర్ గా పనిచేసిన మహేష్ కుమార్ హెడ్ ఆఫీస్‌కు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో డిపో మేనేజర్ వనపర్తి డిఎంగా పని చేసిన వేణుగోపాల్ బాధ్య తల స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కండక్టర్లు, డ్రైవర్లు సమయపాలన పాటిస్తూ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా డిపో అభివృద్ధికి సహకరించాలని కోరారు.

– (కుషాయిగూడ, తెలంగాణ దిశ)

# క్యూ ఆర్ కోడ్ తో సేవలు..!

**ఖమ్మం, తెలంగాణ దిశ :** ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ప్రజల సమస్యల పరిష్కారానికి వినూత్నంగా క్యూఆర్ కోడ్ ఆధారిత ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రారంభించారు. ఇకపై ప్రజలు ఎమ్మెల్యే కార్యాలయం వద్ద వేచి ఉండాల్సిన అవసరం లేకుండా, ఎప్పుడైనా, ఎక్కడి నుంచైనా తమ ఫిర్యాదులను నమోదు చేయవచ్చు. ఈ పోర్టల్ ద్వారా పేరు, గ్రామం, సమస్య వివరాలతో పాటు అవసరమైన పత్రాలను కూడా అప్‌లోడ్ చేయవచ్చు. దరఖాస్తులను పర్యవేక్షించేందుకు 24 మందితో కూడిన కాల్ సెంటర్ కూడా ఏర్పాటు చేశారు. ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు ఎమ్మెల్యేల ఇళ్లు లేదా కార్యాలయాల వద్ద గంటల తరబడి క్యూ కట్టడం సర్వసాధారణం. ఎమ్మెల్యే ఎప్పుడు అందుబాటులో ఉంటారో తెలియక, ఉదయాన్నే వచ్చి వేచి చూసినా ఒక్కోసారి కలిసే అవకాశం లభించదు. ఈ నిరీక్షణకు, ప్రజల ఇబ్బందులకు ముగింపు పలకాలని సంకల్పించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు ఒక వినూత్న పరిష్కారాన్ని ముందుకు తెచ్చారు. కేవలం ఒక క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలు తమ సమస్యలను ఎప్పుడైనా, ఎక్కడి నుంచైనా ఫిర్యాదు చేసేలా ఒక ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ నూతన విధానం ద్వారా ప్రజలు తమ మొబైల్ ఫోన్‌లోని క్యూఆర్ కోడ్ స్కానర్‌తో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద అతికించిన కోడ్‌ను లేదా వాట్సాప్ గ్రూపుల ద్వారా పంపే పీడీఎఫ్‌లోని కోడ్‌ను స్కాన్ చేయగానే పోర్టల్ తెరుచుకుంటుం ది. అందులో దరఖాస్తుదారులు తమ పేరు, ఊరు వంటి ప్రాథమిక వివరాలతో పాటు ఎదుర్కొంటున్న సమస్యను స్పష్టంగా వివరించవచ్చు. అంతేకాదు, సమస్యకు సంబంధించిన పత్రాలను కూడా సులభంగా అప్‌లోడ్ చేసి దరఖాస్తును సమర్పించవచ్చు. ఇలా దరఖాస్తు చేసిన ఫిర్యాదులను ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎక్కడున్నా వెంటనే పరిశీలించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తారు. ఈ ఫిర్యాదుల పరిష్కారాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు, ప్రజల సందేహాలను నివృత్తి చేసేందుకు ఎమ్మెల్యే ఒక ప్రత్యేక కాల్ సెంటర్‌ను కూడా నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే ఈ కాల్ సెంటర్‌లో మండలానికి ముగ్గురు చొప్పున మొత్తం 24 మంది సిబ్బంది పనిచేస్తారు. వీరు దరఖాస్తుల స్థితిని పర్యవేక్షిస్తూ, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేస్తారు. మంగళవారం లాంఛనంగా ప్రారంభించిన ఈ నూతన విధానానికి అనూహ్య స్పందన లభించింది. మొదటిరోజే సుమారు 160 మంది వివిధ సమస్యలపై ఈ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎమ్మెల్యే చూపుతున్న చిత్తశుద్ధికి, దూరదృష్టికి నిదర్శనం కాగా, ఆయన ఐడియాకు ప్రజలు హ్యాట్సాప్ చెబుతున్నారు.

## దొంగల బీభత్సం.. తాళం వేసిన ఇంట్లో చోరీ

తంగళ్లపల్లి : తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలో దొంగలు బీభత్సం సృష్టించారు. రాత్రి గ్రామానికి చెందిన నంగి బాలయ్య ఇంటికి తాళం వేసి ఉండగా గమనించిన దొంగలు ఇంట్లోకి చొరబడి సుమారు రూ. 2 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు అపహరించుకెళ్ళారు. అనారోగ్యం కారణంగా బాలయ్య కుటుంబ సభ్యులు ఆస్పత్రికి వెళ్లగా అంతలోనే ఈ ఘటన చోటుచేసుకుంది.

పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభిం చారు. దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కాగా, గత 15 రోజుల క్రితం కూడా తంగళ్ళపల్లి మండల కేంద్రం, పద్మనగర్ గ్రామంలో దొంగలు రెండు బైకులను దొంగలించిన విషయం తెలిసిందే

# ఉపాధి హామీ అమల్లోకి కొత్త రూల్!



**హైదరాబాద్, తెలంగాణ దిశ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అక్రమా లకు అడ్డుకట్ట వేయడానికి తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ఈకేవైసీ విధానాన్ని ప్రవేశపెడుతోంది. ఆగస్టు 15 నుంచి ఈ విధానం అమలులోకి వస్తుంది. ఈ కొత్త పద్ధతిలో కూలీలను ఫీల్ట్ అసిస్టెంట్లు రెండు సార్లు ఫోటోలను తీసి వాటిని సరిపోల్చి మాత్రమే వేతనాలు మంజూరు చేస్తారు. నకిలీ హాజరు, తప్పుడు ఫోటోల అప్‌లోడ్ వంటి మోసాలను నివారించి వేతనాల చెల్లింపుల్లో పారదర్శకత తీసుకురావడమే దీని ముఖ్య ఉద్దేశంమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అక్రమాలకు అడ్డు కట్ట వేయడానికి తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతోంది. నేషనల్ మొబైల్ మానిటరింగ్ యాప్ లో నకిలీ ఫోటోలు అప్‌లోడ్ చేసి వేతనాలు పొందుతున్నారనే విషయం ప్రభుత్వ దృష్టికి రావడంతో.. త్వరలో ఈకేవైసీ విధానాన్ని అమలు చేయాలని పంచా యతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నిర్ణయించింది. ఈ కొత్త విధానంలో కూలీలు పనికి వచ్చినప్పుడు, నాలుగు గంటల తర్వాత రెండుసార్లు క్షేత్ర సహాయకులు ఫోటోలు తీయాలి. ఈ రెండు ఫోటోల్లోని వ్యక్తులు ఒకేలా ఉంటేనే వేతనాలు మంజూరు చేస్తారు. లేకపోతే వేతనాలు నిలిపివేయబడతాయి. ఉపాధి కూలీలు ఈ విషయాన్ని గమనించాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ విధానం ఆగస్టు 15 నుంచి అమలులోకి రానుంది. దీనిపై సిబ్బందికి త్వరలో శిక్షణ ఇవ్వనున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాను తీసుకుంటే.. 4 లక్షలకు పైగా ఉపాధి కూలీలు ఉన్నారు. చాలా గ్రామాల్లో ఒకరికి బదులు మరొకరు పనులకు వెళ్లి వేతనాలు పొందుతున్నారని సామాజిక తనిఖీల్లో వెల్లడైంది. ప్రజాప్రతినిధుల బంధువులు, క్షేత్ర సహాయకుల కుటుంబీకులు కూడా మస్టర్లలో తప్పుడు హాజరు నమోదు చేస్తున్నట్లు గుర్తించారు. ఈ అక్రమాలను అరికట్టడానికి కేంద్రం ఔఓటూ యాప్‌ను తీసుకొచ్చినా.. కొందరు దానిని కూడా దుర్వినియోగం చేస్తున్నారు. సినీ సెలబ్రెటీలు, రాజకీయ నాయకుల ఫోటోలను అప్‌లోడ్ చేసి వేతనాలు పొందుతున్నారు. ఈ కొత్త వఐజఅ విధానం ద్వారా ఈ అక్రమాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయవచ్చని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్యల ద్వారా వేతనాల చెల్లింపుల్లో పూర్తి పారదర్శకత వస్తుందని, నిజమైన కూలీలకు మాత్రమే ప్రయోజనం కలుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఇక గతంలో విధుల నుంచి తొలగించబడిన ఫీల్డ్ అసిస్టెంట్లకు (ఈం) తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించనుంది. వారిని తిరిగి ఉద్యోగంలోకి తీసుకునేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ మేరకు, వారిని తొలగించిన సర్క్యులర్‌ను రద్దు చేసి, తిరిగి విధుల్లోకి తీసుకునే అవకాశాలను పరిశీలించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఇటీవల అధికారులను ఆదేశించారు. ఈ నిర్ణయం తమను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లలో ఆనందాన్ని నింపింది. దీనిపై త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

## అదృష్టాన్ని తీసుకొస్తామని నట్టేట ముంచుతున్న కేటుగాళ్లు

**కొత్తూరు, తెలంగాణ దిశ :** ఈ మధ్యకాలంలో, పల్లెటూర్లలో కొత్త రకం మోసాలు పుట్టుకొస్తున్నాయి. అమాయక ప్రజల భయాన్ని, నమ్మకాలను ఆసరాగా తీసుకుని కొందరు మోసగాళ్ళు సులభంగా డబ్బులు సంపాదించాలని చూస్తున్నారు. ఊర్లలోని ఇళ్లకు నరదిష్టి, గ్రహ దోషాలు ఉన్నాయని చెప్పి, వాటిని తొలగిస్తామనే పేరుతో కొత్త మోసాలకు తెర తీస్తున్నారు. సరిగ్గా ఇలాగే, మండలం లోని ఎస్ బీ పల్లి గ్రామంలో ముగ్గురు మోసగాళ్లు అయ్యవార్లం అంటూ ఇంటింటికి వెళ్లి, మీ ఇంటికి నర దిష్టి తగిలింది, అందుకే ఇంట్లో గొడవలు, ఆర్థిక సమస్యలు వస్తున్నాయని నమ్మబలికారు. అంతేకాకుండా, మీకున్న సమస్యలన్నిటికీ తాము పరిష్కారం చూపుతామని రూ.7500 ఇస్తే మీ పేరు మీద కొన్ని పూజలు చేసి, అదృష్టాన్ని తీసుకొస్తామని మాయమాటలు చెప్పారు. వారి మోసపూరిత మాటలను గ్రహించిన కొందరు గ్రామ యువకులు వారిని గట్టిగా ప్రశ్నించారు. దీంతో గ్రామం నుంచి సిద్ధాపూర్ వైపు పరారయ్యారు. ఇలాంటి మోసగాళ్లను నమ్మి ప్రజలు తమ కష్టార్జితాన్ని కోల్పోతున్నారని.. ఈ ఘటనలు మన గ్రామీణ సమాజంలో ప్రజల అమాయకత్వాన్ని ఎంతగా దుర్వినియోగం చేస్తున్నాయో చూపిస్తున్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అవగాహన కల్పించాలని, ఎవరైనా ఇలా వచ్చి మాయమాటలు చెప్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు. నరదిష్టి, గ్రహదోషాల పేరుతో డబ్బులు వసూలు చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఈ విషయంలో ప్రజలు చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని లేకపోతే ఇలాంటి మోసాలు మరింత పెరిగి, సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని అంటున్నారు.

# కోనసీమలో కేంద్రీయ విద్యాలయానికి నిధులు..!

**రాజమండ్రి, తెలంగాణ దిశ :** పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన వారిలో చాలా మందిలో తమ పిల్లలు కేంద్రీయ విద్యాలయంలో చదివించాలని ఉంటుంది. ఎందుకంటే అక్కడ సీబీఎస్ఈ కరికులమ్ ఉంటుంది కాబట్టి. ప్రాథమిక విద్యలో కేంద్రీయ విద్యాలయానికి ఉన్న విలువ అటువంటిది. అయితే కేంద్రీయ విద్యాలయాలు చాలా పరిమితంగా ఉండడంతో చాలా మందితల్లిదండ్రులు సీబీఎస్ఈ సిలబస్‌పై ఉన్న మక్కువతో తమ శక్తికి మించి ఈ సిలబస్ ఆఫర్ చేస్తోన్న ప్రయివేటు విద్యాసంస్థల ను ఆశ్రయించే పరిస్థితి ఉంటుంది. అయితే ఇలా ఆకాంక్షించే వారి కో గుడ్‌న్యూస్ ఇది. కేంద్రీయ విద్యాలయం ఇప్పుడు అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఏర్పాటుకు మార్గం సుగమం అయ్యింది. అల్లవరం మండలం ఓడలరేవు సముద్రతీర ప్రాంతంలో 7.50 ఎకరా ల భూమిలో కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి ఇప్పటికే ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయగా భవన, మౌలిక సదుపాయాల కల్పన కోసం 7.50ఎకరాల భూమిని పరిశీలన చేశారు అధికారులు. అయితే ఇప్పుడు తాజాగా భూ సేకరణ నిమిత్తం రూ.3.30 కోట్లు ప్రభుత్వం మంజూరు చేయడంపై కోనసీమ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇంతవరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రాజమం డ్రిలో కేంద్రీయ విద్యాలయ ఉండగా అది ఓఎన్జీసీ సహకారంతో కొనసాగుతోంది. అయితే ఇప్పుడు అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మరొకటి మంజూరు కాగా ఇది రెండో కేంద్రీయ విద్యాలయం.

అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు సాగర తీరం సమీపంలో ఈ కేంద్రీయ విద్యాలయాన్ని నిర్మించేందుకు అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధూర్ చొరవతో భూ సేకరణ నిమిత్తం నిధులు మంజూరు కాగా దీనికి కృషిచేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఎంపీ హరీష్ కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అల్లవరం మండలంలోని వడలరేవు గ్రామంలో కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి మార్గం సుగమం అవ్వడంతో ముఖ్యంగా ఈ ప్రాంత విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా కోనసీమ వాసులు ఎదురుచూస్తోండగా ఈప్రాంతంలో ముఖ్యంగా వ్యవసాయ, మత్స్యకార కుటుంబాలు, కార్మిక కుటుంబాల్లోని పిల్లలతో పాటు ఇతర ప్రైవేటు రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లలకు స్థానికంగా ఉన్నతమైన సీబీఎస్ఈ విద్యను అందించే అవకాశం కలగడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సీబీఎస్ఈ కోర్సను తమ పిల్లల్ని పడుతున్నారు. పిల్లల భవిష్యత్తు కోసంఓడలరేవు గ్రామం లో కేంద్రీయ విద్యాలయాన్ని త్వరితగతిన ప్రారంభించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎంపీ హరీష్ బాలయోగి తెలిపారు.

# రాజీవ్ స్వగృహ వేలం రూ.100 కోట్లు!



**హైదరాబాద్, తెలంగాణ దిశ :** సొంత ఇల్లు అనేది ప్రతీ ఒక్కరి కల. దీనిని నెరవేర్చుకోవడానికి చాలా మంది తమ సంపాదనలో సేవింగ్స్ చేసుకుంటున్నారు. ప్రతీ నెల 30 శాతం వరకు డబ్బులను ఆదా చేసుకొని.. ఫ్లాట్ లేదా ఇండిపెండెంట్ హౌస్‌లను కొనుగోలు చేస్తుంటారు. ఇలా వారి సొంతింటి కలను సాకారం చేసుకుంటారు. అయితే ప్రభుత్వం కొన్ని ప్లాట్లను తక్కువ ధరలకు వేలం వేసి విక్రయిస్తున్నారు. దీనిలో వాటిని కొనుగోలు చేసేందుకు పోటీ కూడా ఎక్కువగా ఉంటుంది. దీనిలో భాగంగా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలోని ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలోని రాజీవ్ స్వగృహ ప్లాట్లకు వేలం వేయగా దాదాపు రూ.100 కోట్ల వరకు ఆదాయం వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి కల సొంత ఇల్లు. దీనిని నిజం చేసుకోవడానికి చాలామంది తమ కష్టార్జితంలో కొంత భాగాన్ని పొదుపు చేస్తూ ఉంటారు. సాధారణం గా.. వేతనం పొందే వ్యక్తులు నెలవారీ ఆదాయంలో 30 శాతం వరకు ఆదా చేసి.. ఆ తర్వాత స్థలం లేదా ఇంటిని కొనుగోలు చేస్తుంటారు. ఇదిలా ఉంటే.. ఇల్లు కొనుగోలు చేసే వారికి అదనంగా ప్రభుత్వం తక్కువ ధరలకే ప్లాట్లను వేలం వేయడం వంటి కార్యక్రమాలు ఎంతో సహాయంగా నిలుస్తున్నాయి. తెలంగా ణ ప్రభుత్వం ఆధ్వర్యంలోని రాజీవ్ స్వగృహ పథకం ద్వారా వేలం వేసిన ప్లాట్లకు తాజాగా భారీ స్పందన లభించింది. ఈ వేలంలో సుమారు రూ. 100 కోట్లకు పైగా ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని బహదూ ర్‌పల్లిలో ఉన్న రాజీవ్ స్వగృహ ప్లాట్ల వేలానికి అనూహ్యమైన స్పందన లభించింది. ఈ విషయాన్ని రాజీవ్ స్వగృహ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతం వెల్లడించారు. మేడ్చల్ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ విలువ అంచనాలకు మించి పెరిగిందడంలో ఈ వేలం మరోసారి రుజువు చేసింది. మంగళవారం జరిగిన బహిరంగ వేలంపాటలో మొత్తం 68 ప్లాట్లకు గాను.. తొలి రోజు 50 ప్లాట్లకు వేలం నిర్వహించారు. రాత్రి 8 గంటల వరకు జరిగిన ఈ వేలంపాటలో గరిష్టంగా చదరపు గజం ధర రూ. 46,500 పలికినట్లు గౌతం తెలిపారు. వేలం నిర్వహించిన 50 ప్లాట్ల విక్రయం ద్వారా సుమారు రూ. 100 కోట్ల మేర ఆదాయం వచ్చిందని మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతం తెలిపారు. సుమారు 119 మంది ఈ ప్లాట్లను కొనుగోలు చేయడానికి పోటీ పడ్డారు. సగటున ప్రతీ ఒక్క ప్లాట్‌కు 30 మందికి పైగా పోటీ పడ్డారంటే.. వీటికి ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు. అంతే కాకుండా.. ఈ ప్లాట్లు ఔటర్ రింగ్ రోడ్డుకు(ఓఆర్ఆర్) అతి సమీపంలో ఉండటం కూడా ఈ భారీ డిమాండ్‌కు ఒక కారణంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న నిపుణులు చెబుతున్నారు. వేలంలో విక్రయించబడని ఈ ప్లాట్లు 200 నుంచి 1000 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్నాయి. వీటిలో కార్నర్ ఫ్లాట్‌కు రూ. 30,000.. మిడిల్, ఇతర ఫ్లాట్లకు రూ. 27,000 కనీస ధరగా నిర్ణయించారు. ఈప్రభుత్వం ఈ రకమైన వేలం ప్రక్రియను చేపట్టడం వల్ల ప్రభుత్వ ఖజానాకు గణనీయమైన ఆదాయం వస్తుంది. మరోవైపు.. రియల్ ఎస్టేట్ వ్యాపార మార్కెట్‌లో పెరుగుతున్న ధరల నేపథ్యంలో.. ప్రభుత్వం తక్కువ ధరలకే ఈ ప్లాట్లను వేలం వేయడం వల్ల సామాన్య ప్రజలకు కూడా సొంతింటి కలను నిజం చేసుకునే అవకాశం లభిస్తుంది. ముఖ్యంగా.. అభివృద్ధి చెందుతున్న నగరాలకు దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో భూముల ధరలు పెరగడం.. మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో ఇటువంటి వేలం పాటలు విజయవంతమవుతున్నాయి. హైదరాబాద్‌లోని ఔటర్ రింగ్ రోడ్డు చుట్టుపక్కల ప్రాంతాలు, ముఖ్యంగా మేడ్చల్, శంషాబాద్, నార్సింగి, కీసర వంటి ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి.

# 1100 కిలోమీటర్ల కొత్త రహదారులు



**హైదరాబాద్, తెలంగాణ దిశ :** తెలంగాణలో రహదారుల అభివృద్ధికి కేంద్రం భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని కేంద్రరోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ (మోర్త్)15 కొత్త జాతీయ రహదా రులను నిర్మించనుంది. మొత్తం 1,123 కిలోమీటర్ల పొడవు గల ఈ ప్రాజెక్టులకు రూ.33 వేల కోట్లు ఖర్చు కానుంది. రాబోయే మూడేళ్లలో ఈ పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ రహదారుల నిర్మాణం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, ఉపాధి కల్పనకు ఊతమిస్తుంది. తెలం గాణ రహదారులకు మహర్దశ పట్టనుంది. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో రహదారులు కీలకం కాగా.. తెలంగాణలో కొత్తగా 15 జాతీయ ర హదారులు నిర్మించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో కొత్త జాతీయ రహదారులు, బైపాస్ రోడ్లు, వంతెనల నిర్మాణానికి కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ (మోర్త్) భారీ ప్రణాళికలు రూపొందించింది. మొత్తం 15 కొత్త ఎన్‌హెచ్ ప్రాజెక్టులను చేపట్టనుంది. వీటిలో 12 పనులకు ఇప్పటికే డీపీఆర్ (వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక) కన్సల్టెన్సీ కోసం బిడ్‌లను ఆహ్వానిం చింది. మిగిలిన మూడు పనులకు త్వరలో బిడ్‌లు పిలవనుంది. ఈ ప్రాజెక్టుల మొత్తం పొడవు 1,123 కిలోమీటర్లు కాగా.. ప్రాథమిక అంచనాల ప్రకారం దీనికి రూ.33 వేల కోట్లు ఖర్చు అవుతుంది. కన్సల్టెన్సీ నివేదికలు వచ్చిన తర్వాత త్వరలోనే పనులు ప్రారంభించి, రాబోయే మూడేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ రహదారులు అందుబాటులోకి వస్తే.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పుంజుకోనుంది. ఆయా ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలు రానున్నాయి. కొత్త పరిశ్రమలు ఏర్పాటు, ఉద్యోగ కల్పన కూడా జరగనుంది. రహదారుల నెట్‌వర్క్ గణనీయంగా మెరుగుపడి, ప్రజలకు ప్రయాణాలు మరింత సురక్షితంగా, వేగంగా మారతాయి.

ముఖ్యమైన ప్రాజెక్టుల వివరాలు: నిజామాబాద్-జగ్‌దల్‌పూర్ (ఎన్‌హెచ్-63): నిజామాబాద్-జగ్‌దల్‌పూర్ సెక్షన్‌లో రోడ్డు పనులు, బ్రిడ్జిల నిర్మాణం, బోధన్-నిజామాబాద్ సెక్షన్‌ను విస్తరించి వంతెనలు ఏర్పాటు. జడ్చర్ల-కోదాడ (ఎన్‌హెచ్-167): జడ్చర్ల నుంచి కోదాడ వరకు నాలుగు వరుసల రహదారిగా నిర్మాణం, మహబూబ్‌నగర్ బైపాస్ రహదారి. హైదరాబాద్-మెదక్ (ఎన్‌హెచ్-765డీ): హైదరాబాద్ ఓఆర్ఆర్-మెదక్ మధ్య నాలుగు లేన్ల రహదారి, మెదక్ బైపాస్ నిర్మాణం. నకిరేకల్-తానంచర్ల (ఎన్‌హెచ్-365): నకిరేకల్- తానంచర్ల సెక్షన్‌లోరహదారి, బ్రిడ్జి నిర్మాణం, సూర్యాపేట-జనగామ మధ్య నాలుగువరుసల రహదారి, ఖమ్మం-సత్తుపల్లి మధ్య రహదారి. రుద్రంపూర్-భద్రాచలం (ఎన్‌హెచ్-30): రుద్రంపూర్-భద్రాచలం మధ్య నాలుగు వరుసల రహదారి, కొత్తగూడెం, పాల్వంచ బైపాస్‌ల నిర్మాణం. మన్నెగూడ-రావులపల్లి (ఎన్‌హెచ్-163): మన్నెగూడ-రావులపల్లి మధ్య నాలుగు వరుసల రహదారి, హైదరాబాద్-భూపాలపట్నం మధ్య రహదారుల ఉన్నతీకరణ, వంతెనల నిర్మాణం. కల్యాణ్-నిర్మల్ (ఎన్‌హెచ్-61): కల్యాణ్-నిర్మల్ సెక్షన్‌లో నాలుగు వరుసల రహదారి. పరకాల-భూపాలపల్లి (ఎన్‌హెచ్-353సీ): పరకాల, భూపాలపల్లి బైపాస్ రహదారుల నిర్మాణం. ఖమ్మం-వరంగల్ (ఎన్‌హెచ్-563): ఖమ్మం నుంచి వరంగల్ వరకు నాలుగు లేన్ల రహదారి నిర్మాణం

# ఆదివాసుల హక్కులు, సంస్కృతి, మనుగడకు పోరాటం..

ప్రపంచవ్యాప్తంగా 80 దేశాల్లో సుమారు 40 కోట్ల మంది ఆదివాసులు జీవిస్తున్నారు. భారత దేశంలో 705 ఆదివాసీ తెగల్లో సుమారు 10 కోట్ల మంది జీవిస్తున్నారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ఆదివాసుల రాజ్యాంగ హక్కులను గుర్తించడానికి నిరాకరిస్తున్నది. అడవులపై ఆదివాసులు సాధించిన హక్కులను తొలగించి బడా కార్పొరేట్ కంపెనీలకు ప్రవేశం కల్పిస్తున్నది. ప్రపంచ ఆదివాసుల అస్తిత్వాన్ని రక్షించాలంటే వారికి రాజ్యాంగ పరమైన హక్కులు వుండాలి. అడవిపై పూర్తి హక్కులు వుండాలి. వీటితో పాటుగా వారి భాష, సంస్కృతి రక్షణకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేదిక మీద నినదించాల్సిన పరిస్థితి ఏర్పడింది. జీవో నంబర్ 3 ప్రాధాన్యత: భారత రాజ్యాంగం 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసులకు అడవులు, భూములపై అధికారాలు కల్పించింది. షెడ్యూల్ ప్రాంతంలో ఆర్టికల్ 30,32,34 ప్రకారం ఎంఎల్ఏ, ఎంపీ స్థానాలు, పీసా చట్టం ప్రకారం సర్పంచ్, ఎంపిపి స్థానాలలో ఆదివాసులకు వంద శాతం రిజర్వేషన్ కల్పించింది. రాజ్యాంగం కల్పించిన హక్కులకు అనుగుణంగా ఆదివాసీ ప్రాంతాల్లో 100 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆదివాసీ గిరిజన సంఘం పోరాడుతున్నది. జీవో నెం.3 స్థానంలో ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ నియామక చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలి. కోర్టుల జోక్యం లేకుండా చర్యలు తీసుకోవాలి. ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంతంలో జీవో సంబర్ 3 చట్టబద్ధత ఉండగా 19 శాఖల్లో 36 రకాల ఉద్యోగాలు ఆదివాసీలకు హక్కుగా పొందేవారు. 2020లో సుప్రీంకోర్టు జీవో నంబర్ 3 రద్దు చెయ్యడంతో ఏజెన్సీలో హక్కుగా పొందే ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయాయి. జీవో నంబర్ 3 చట్టబద్ధత ఉండగా ఏజెన్సీ ప్రాంతాల్లో కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ పేరుతో వందలాది పోస్టులు ఆదివాసీ యేతరులు లబ్ధి పొందారు. జీవో నంబర్ 3 రద్దు అనంతర కాలంలో సచివాలయం, మెడికల్, విద్యాశాఖ, ఐసిడిఎస్, ఏకలవ్య స్కూలు, పాడేరు మెడికల్ కాలేజీ పోస్టుల నియామకంలో ఆదివాసులకు 6 శాతం రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడంతో ఆదివాసులు వందలాది ఉద్యోగాలు కోల్పోయారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డిఎస్సీ నోటిఫికేషన్లో ఆరు శాతం రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడంతో ఆదివాలకు తీవ్ర అన్యాయం జరిగింది. రాష్ట్ర ఏజెన్సీ ఐటిడిఎ పరిధిలో 766 ఉపాధ్యాయ పోస్టులు నోటిఫై చేస్తే ఆదివాసీలకు దక్కేది కేవలం 42 పోస్టులు మాత్రమే. ఆదివాసీ ప్రాంతాల్లో 94 శాతం నివాసం ఉన్న ఆదివాసులకు 6 శాతం పోస్టులు, నివాసం ఉన్న గిరిజనేతరులకు మాత్రం 94 శాతం పోస్టులు దక్కడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఆదివాసీ గిరిజన సంఘం ఏజెన్సీ స్పెషల్ డిఎస్సీ సాధన కమిటీ, ఇతర ఆదివాసీ సంఘాల పోరాటంతో సిఎంఓ కార్యాలయంతో చర్చల అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి గిరిజన సంక్షేమ శాఖ రివ్యూ సమావేశం అనంతరం ఏజెన్సీలో వందశాతం ఉద్యోగ కల్పనకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటన చేశారు. రంపచోడవరం, పార్వతీపురం మన్యం, పాడేరు ఐటిడిఎలో జీవో నంబర్ 3 చట్టబద్ధతపై ప్రజాభిప్రాయ సేకరణ సమావేశంలో ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ నియామక చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేసింది. ప్రభుత్వం మాత్రం జీవో నంబర్ 3 చట్టబద్ధతకు మూడు ఆప్షన్లను పరిశీలిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఆదివాసీ ప్రాంతాల్లో వంద శాతం ఉద్యోగం కల్పిస్తేనే ఆదివాసులకు న్యాయం జరుగుతుందని మిగతా ఆప్షన్లైన యాభై, జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తే ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేస్తున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల హామీ ప్రకారం 100 శాతం ఉద్యోగ కల్పనకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటన



చేస్తూ%ో%మరోవైపు మెగా డిఎస్సీలో ఆదివాసులకు 6 శాతం రిజర్వేషన్ అమలుకు పూసుకుని ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేస్తున్నది. మెగా డిఎస్సీ నుండి ఆదివాసీ ప్రాంత పోస్టులు మినహాయించాలని ఏజెన్సీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేస్తూ పోరాడుతున్నది.

ఎఎస్ఆర్ జిల్లా: ఆదివాసులు అత్యధికంగా నిర్వాసితులు అవుతున్న ప్రాంతం దేశంలోకెల్లా అత్యధిక మంది ఆదివాసులను జల సమాధి చేస్తున్న జిల్లాలో అల్లూరి సీతారామరాజు జిల్లా మాత్రమే. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో 9 మండలాలలోని 270 గ్రామాలలో సుమారు 2.50 లక్షల మంది ఆదివాసులు జల సమాధి అవుతున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం, పెదకోట, గుజ్జేలి, చిట్టంపాడు, ఎర్రవరంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి సుమారు 100 గ్రామాల్లో 10 వేల మంది ఆదివాసులు జలసమాధి అవుతున్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం నిర్వాసితుల సమస్యలను గాలికొదిలేశాయి. ఆదివాసుల అడవులను అదాని పరం చేస్తున్నాయి. అటవీ హక్కుల చట్టాన్ని బలహీన పరచి అల్లూరి సీతారామరాజు జిల్లా షెడ్యూల్ ప్రాంతంలో అపారమైన సహజ వనరులు ఉన్న అడవులను ప్రైవేట్ సంస్థలకు కట్టబెడుతున్నాయి. అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విజయనగరం జిల్లాలకు చెందిన అనంతగిరి, కొయ్యూరు, చింతపల్లి, దేవరపల్లి, వేపాడ మండలాల్లో పెదకోట, గుజ్జేలి, చిట్టంపాడు, ఎర్రవరం, చింతలపూడి, మారికలో అదాని ఎనర్జి, నవయుగ ప్రైవేట్ కంపెనీలకు హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం వలన సుమారు 100 గ్రామాల్లో 10 వేల మంది ఆదివాసులు జలసమాధి అవుతున్నారు. సుమారు 7 వేల ఎకరాల ఆటవీ భూములు అదానీ ఎనర్జి తదితర సంస్థలకు అప్పగించేందుకు రాష్ట్ర టిడిపి కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. పెదకోట హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ సామర్థ్యాన్ని 800 మెగావాట్ల నుండి 1800 మెగావాట్లకు, చింతలపూడి, మారిక మధ్యలో నిర్మాణ సామర్థ్యాన్ని 600 మెగావాట్ల నుండి 900 మెగావాట్లకు పెంచుతూ జీవో నంబర్ 51 జారీ చేసింది. ఆదివాసులకు నష్టం కల్గిస్తున్న జీవో నంబర్ 51 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ గిరిజన సంఘం పోరాడుతున్నది. పీసా గ్రామసభ ఆమోదం లేకుండా 1/70, అటవీ హక్కుల చట్టాన్ని ఉల్లంఘించి షెడ్యూల్ ప్రాంతంలో ప్రైవేట్ కంపెనీలకు హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ ఒప్పందాలకు అనుమతినిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులకు నష్టం కలిగిస్తున్న జీవో నంబర్ 51 రద్దు చేయాలని, 1/70, అటవి హక్కుల, పీసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేస్తున్నది. దేవరాపల్లి మారిక గిరిజన సబ్ ప్లాన్ ప్రాంతంలో నిర్మిస్తున్న హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణంపై 2013 భూసేకరణ చట్టాన్ని ఉల్లంఘించి ఆదివాసుల ఆమోదం లేకుండా ముందుకెళ్తున్నది. హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణం వెంటనే ఆపాలని ఆదివాసి గిరిజన సంఘం పోరాటం చేస్తున్నది.

# ట్రంపు దెబ్బకు రొయ్యల రైతు కుదేలు



- అమెరికా సుంకాల పెంపుతో తగ్గిన ధరలు
- పంట చేతికొచ్చే దశలో కోలుకోలేని దెబ్బ
- ఆక్వా రంగంపై ప్రభావం ఉంటుందన్న సిఎం చంద్రబాబు

**ఒంగోలు, తెలంగాణ దిశ :** మన దేశం నుంచి అమెరికాకు రొయ్యలు ఎగుమతి అవుతుండడంతో అక్కడ ఏ నిర్ణయం తీసుకున్నా ఇక్కడ ఈ తీవ్ర ప్రభావం పడుతోంది. అమెరికా అధ్యక్షులు ట్రంప్ భారత్‌ను రష్యాతో వాణిజ్యంపై హెచ్చరిస్తూ సుంకాల పెంపును ప్రకటించారు. తొలుత 25 శాతం సుంకం విధించారు. ఆ తర్వాత మరో 25 శాతం కూడా విధించారు. దీంతో, సుంకం 50 శాతానికి చేరింది. దీంతో, రెండు, మూడు రోజుల్లోనే రొయ్యలు పతనమయ్యాయి.
ట్రంప్ ప్రకటనను అడ్డుపెట్టుకొని కూడా వ్యాపారులు ధరలు తగ్గిస్తున్నారని రైతులు చెబుతున్నారు. పంట చేతికి వచ్చే దశలో ఈ పరిణామాలతో వారు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ నెల రెండున 'అన్నదాతా–సుఖీభవ' ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా దర్శి వచ్చిన సిఎం చంద్రబాబు కూడా ట్రంప్ సుంకాల పెంపు ప్రభావం ఆక్వా రంగంపై పడుతుందని చెప్పారు. ప్రత్యామ్నాయాలు ఆలోచించాలి. ఎగుమతులపైనా ఆంక్షలు, ప్రభావం ఉండడంతో మొత్తంగా ఆక్వా రంగం సంక్షోభంలో పడింది.
ధరల పతనం ఇలా: ఇటీవల వరకూ 20 కౌంట్ రొయ్యల ధర కిలో రూ.640 ఉండగా, ఇప్పుడు రూ.590కు పడిపోయింది. 30 కౌంట్ ధర రూ.470, 40 కౌంట్ ధర రూ.380 ఉంది. వీటి ధర సగటున కిలోకు ధర రూ.40 పతనమైంది. ఈ లెక్కన టన్నుకు రూ.4 లక్షల వరకూ నష్టం వాటిల్లుతోంది. వెనామీ రొయ్య వంద కౌంట్ రూ.240 నుంచి రూ.220కు పడిపోయింది.
ఎగుమతుల్లో 20 శాతమే అమెరికాకు..: రాష్ట్రం నుంచి రొయ్యలు అమెరికాకు 20 నుంచి 30 శాతం ఎగుమతి అవుతుంటాయని చినగంజాం ప్రాంత ఆక్వా రైతు మద్దినేని శ్రీనివాసరావు తెలిపారు. ఎక్కువగా శాతం చైనా, జపాన్ వంటి దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. అమెరికా ప్రభావమే ఎక్కువగా ఎగుమతులపై ఉంటుందని చెబుతున్నారు. రొయ్యలను దేశీయ వినియోగం తక్కువగా ఉంది. రెస్టారెంట్లలోనూ వీటిని తక్కువగా వినియోగిస్తున్నారు. ఆక్వా కంపెనీలు కూడా రొయ్యలను విదేశాలకు ఎగుమతిపైనే దృష్టి పెడుతున్నాయి. శింగరాయకొండ వద్ద ఉన్న భారీ ప్రాసెసింగు కంపెనీలు ఎగుమతులపైనే నడుస్తున్నాయి.
నిలిచిన ఎగుమతులు: ఒక కంటైనర్‌లో 16 టన్నులు ఎగుమతి అవుతుంటాయి. దీని విలువ సుమారు రూ.1.28 కోట్ల వరకూ ఉంటుంది. గతంలో ఐదు శాతం ట్యాక్స్ ప్రకారం ఎగుమతిదారులు రూ.6.40 లక్షలు కట్టేవారు. సుంకం 50 శాతానికి పెంపు వల్ల ఇప్పుడు రూ.64 లక్షలు కట్టాలి. దీంతో, ఎగుమతులు నిలిచిపోయాయి. తక్కువ కౌంట్ రొయ్యలను స్థానిక రెస్టారెంట్లు, మార్కెట్లలో అమ్మకాలు చేస్తే ధరలు హెచ్చుతగ్గుల సమయాల్లో నష్టం తగ్గే వీలుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**కోస్తా ప్రాంతంలో ఆయువుపట్టుగా ఆక్వా సాగు:**
ప్రకాశం, బాపట్ల, నెల్లూరు జిల్లాల్లోనే కాకుండా కోస్తా జిల్లాల్లో ఆక్వా సాగు ఆయువు పట్టుగా, తీర ప్రాంత ఆర్థికాభివృద్ధికి కీలకంగా ఉంది. మధ్యతరగతి రైతులతోపాటు కంపెనీలు, రాజకీయ నేతలూ ఈ సాగులో ఉన్నారు. బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో వేటపాలెం, చినగంజాం, నాగులుప్పలపాడు, ఒంగోలు, కొత్తపట్నం, సింగరాయకొండ, ఉలవపాడు తదితర మండలాల్లో సుమారు 12,500 ఎకరాల్లోపైగా ఆక్వా సాగు ఉంది. వెనామీ, టైగర్ రొయ్యలను సాగు చేస్తున్నారు. రొయ్యల చెరువుల్లో సాగు చేసే వాటిలో 90 శాతం విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి.

# పెరుగుతున్న దూరం...



**గుంటూరు, తెలంగాణ దిశ :** ఏపీలో అధికారం పోయిన తర్వాత బీజేపీకి దగ్గరయ్యేందుకు తీవ్రప్రయత్నాలు చేస్తున్నారు మాజీ సీఎం జగన్. బెంగుళూరు వేదికగా అక్కడి నేతల ద్వారా తనవంతు ప్రయత్నాలు చేశారు. ఈ విషయంలో బీజేపీ నుంచి ఎలాంటి సంకేతాలు రాలేదు. దీంతో జగన్ జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టారు. దాని ద్వారా బల ప్రదర్శన చేశారు. జగన్‌కు మద్దతుగా ఉండే ఏపీలో కొందరు బీజేపీ నేతలు హైకమాండ్‌కి దృష్టికి పంపించినట్టు సమాచారం. ఎన్నికల్లో ఓడినా, మాజీ సీఎంకు ప్రజల్లో ఆదరణ ఉందన్నది అందులోని సారాంశం. ఈ విషయం లో కమలనాథుల నుంచి ఎలాంటి సంకేతాలు వచ్చేయో తెలీదు. మంత్రి సత్యకుమార్ ఎదురుదాడి చూసి షాకయ్యారు వైసీపీ నేతలు. ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నేతలకు కౌంటరిస్తున్నారు టీడీపీ–జనసేన నేతలు. కానీ బీజేపీ నుంచి ఎలాంటి కౌంటర్లు పడలేదు. హైకమాండ్ సంకేతాలు ఏమో తెలీదుగానీ మంత్రి సత్యకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. మద్య కుంభకోణం సూత్రధారి జగన్ అరెస్టు కానున్నారంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు కూటమి ఏడాది పాలనపై చర్చకు సిద్ధమేనంటూ ఎటాకింగ్ మొదలుపెట్టారు. ఉన్నట్లుండి మంత్రి సత్యకుమార్ కామెంట్స్‌పై వైసీపీలో అప్పుడే చర్చ మొదలైంది. మంత్రి మాటల వెనుక బీజేపీ హైకమాండ్ ఉండవచ్చని అంటున్నారు. అందువల్లే నేరుగా లిక్కర్ స్కామ్‌లో జగన్ అరెస్టు కావడం ఖాయమని ఓపెన్‌గా చెప్పారని అంటున్నారు. మంత్రి సత్యకుమార్ గురించి చెప్పనక్కర్లేదు. హోంమంత్రి అమిత్ షాకు సత్యకుమార్ నమ్మినబంటుగా చెబుతారు ఆ పార్టీ నేతలు. సమయం, సందర్భం వచ్చినప్పుడు ఆఫ్ ద రికార్డులో చెబుతుంటారు. అందువల్లే మొన్నటి ఎన్నికల్లో ఆయన ధర్మవరం నుంచి గెలవడం, ఆ తర్వాత చంద్రబాబు కేబినెట్‌లో మంత్రి కావడం చకచకా జరిగిపోయిందని అంటున్నారు. దీనికితోడు లిక్కర్ కేసు వ్యవహారం వైసీపీని కకావికలం చేసింది. దాని మూలాలు ఏకంగా అధినేత మెడకు చుట్టుకున్నాయి. జరిగిన.. జరుగుతున్న పరిణామాలను గమనించిన బీజేపీ పెద్దలు మంత్రి సత్యకుమార్ ద్వారా ఎదురుదాడికి దిగేలా చేశాయని అనుకుంటున్నారు వైసీపీ నేతలు. ఈ లెక్కన వైసీపీకి కమలం నుంచి కష్టాలు తప్పవని అంటున్నారు. రాబోయే రోజుల్లో ఇంకా ఏం జరుగుతుందో చూడాలి.

# హైదారాబాద్ లోనే ఇంకా ఏపీ ఆఫీసులు!

**అమరావతి, తెలంగాణ దిశ :** రాష్ట్ర విభజన జరిగి 11 సంవత్సరాలు దాటుతోంది. కానీ ఇంతవరకు విభజన హామీలు అమలుకు నోచుకోవడం లేదు. సమస్యలు పరిష్కరించడం లేదు. రాజకీయ భిన్న ప్రభుత్వాలు, విభేదించే నాయకుల పుణ్యమా అని విభజన హామీలు అమలుకు నోచుకోవడం లేదు. ముఖ్యంగా తెలంగాణ నుంచి ఏపీకి రావాల్సిన రెండు కార్యాలయాల జాడలేదు. దీంతో ఏపీ ప్రజలు పడుతున్న బాధలు వర్ణనాతీతం. ప్రధానంగా ఆధార ప్రాంతీయ కార్యాలయం, జనాభా లెక్కల సేకరణ కార్యాలయం ఇప్పటికీ తెలంగాణ నుంచి పనిచేస్తున్నాయి. దీంతో ఏ చిన్న సమస్యకు పరిష్కారం కావాలన్నా.. హైదరాబాదులోని ప్రాంతీయ కార్యాలయాలకు సంప్రదించాల్సి వస్తోంది. అసలు ఈ కార్యాలయాలు ఏపీలో కార్యకలాపాలు ప్రారం భించేలా చేయడంలో పాలకులు విఫలమయ్యారని ఆరోపణలు వినిపి స్తున్నాయి. ఆ వచ్చేఏడాది ద్వితీయార్థంలో జనగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే జనాభా లెక్కల సేకరణ కార్యాల యం తెలంగాణ నుంచే పని చేస్తుంది. ఏపీ జనగణన ఆపరేషన్ డైరెక్టర్గా ఐఏఎస్ అధికారి నివాస్ ను నియమిస్తూ జూలై 16న కేంద్ర హోం శాఖ నోటిఫికేషన్ ఇచ్చింది. అందులోనూ హైదరాబాద్ కేంద్రంగా పనిచేయాలని నిర్దేశించింది రాష్ట్ర విభజ జరిగినా.. ఏపీ మాత్రం దేశంలో పెద్ద రాష్ట్రంగానే ఉంది. విభజన హామీల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఏపీకి తరలించాల్సి ఉంది. 11 ఏళ్లు గడుస్తున్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు మాత్రం ఏపీ వైపు చూడడం లేదు. దానికి కారణం లేకపోలేదు. ఏపీకి రాజధాని లేకపోవడమే ప్రధాన కారణం. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల జనాభా గణన కార్యాలయాలకు సొంత వెబ్ సైట్లు ఉన్నాయి. అందులో ఆయా రాష్ట్రాలు, జిల్లాల వారిగా జనాభా లెక్కల వివరాలు, గెజిట్ నోటిఫికేషన్లు ఉంటాయి. మన పక్కనే ఉన్న తమిళనాడు, ఒడిస్సా, కర్ణాటక కార్యాలయాలకు సైతం వెబ్సైట్లు ఉన్నాయి. తెలంగాణలో కొనసాగుతున్న ఏపీకి సంబంధిం చిన కార్యాలయానికి మాత్రం సొంత వెబ్సైట్ లేదు. ఇది ముమ్మాటికి ఇబ్బందికరమే. ప్రస్తుతం దేశ పౌరుడికి గుర్తింపు ఆధార్ విశిష్ట ప్రాధికార పత్రంగా దానికి గుర్తింపు ఉంది. అయితే ఆధార్ వ్యవహారాలను పర్యవేక్షించే యుఐడిఏఐ ప్రాంతీయ కార్యాలయం కూడా ఏపీలో లేదు. ఏపీకి సంబంధించిన ప్రాంతీయ కార్యాలయం హైదరాబాదులో కొనసాగుతోంది. దేశవ్యాప్తంగా యుఐడిఏఐ కి ఎనిమిది ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి. ప్రజల సౌలభ్యం కోసం ఆర్వోల పరిధిలో రాష్ట్ర కార్యాలయాలు ఏర్పాటు చేశారు. అయితే దక్షిణాది రాష్ట్రాల్లో ఏర్పాటైన ఈ కార్యాలయం.. ఏపీలో మాత్రం లేదు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉన్నా హైదరా బాదులోని అధికారులనే సంప్రదించాలి. ఫోన్ చేసి అడిగితే అధికా రులు అందుబాటులో లేరనే సమాధానం వస్తుంటుంది. దీంతో ప్రజలు చాలా అసౌకర్యానికి గురవుతున్నారు.

# మళ్లీ జిల్లాల పునరవ్యవస్థీకరణ

**అనంతపురం, తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటు.. జిల్లాలు సరిహద్దులు, పేర్ల మార్పు.. మండలాల మార్పులు, చేర్పు లపై కసరత్తు చేస్తోంది. ఇటీవల ఏడుగురు మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘాన్ని కూడా ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో అనగాని సత్యప్ర సాద్, నిమ్మల రామానాయుడు, నాదెండ్ల మనోహర్, సత్యకు మార్ యాదవ్, పి.నారాయణ, వంగలపూడి అనిత, బీసీ జనార్దన్‌రెడ్డి లు సభ్యులుగా ఉన్నారు. తాజాగా కేబినెట్ భేటీలో జిల్లాలకు సంబం ధించిన అంశాలన్ని చంద్రబాబు ప్రస్తావించారు. ఈ మేరకు నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆ కేబినెట్ సబ్ కమిటీని ఆదేశిం చారు. ఈ మేరకు జిల్లాల పేర్ల మార్పు, ప్రధాన కేంద్రాలు, డివిజన్‌లు, సరిహద్దులు, మండలాల అంశంపై కమిటీ పరిశీలన ఎంతవరకు వచ్చిందని ఆరా తీశారట. అలసు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారా అని అడిగారట. కొత్త జిల్లాల ఏర్పాటులో గత ప్రభు త్వం కొన్ని తప్పులు చేసిందన్న చంద్రబాబు.. వాటిని సరిదిద్దాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారట. ఉపసంఘం సమావేశం అవుతుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ సీఎంకు వివరించారట. అయితే డిసెంబర్ నాటికి ఈ సమస్యల్ని ఓ కొలిక్కి రావాలని ఆలస్యం చేయొద్దని సూచించారట. ఈ ఉప సంఘం జిల్లాల పేర్ల మార్పు, సరిహద్దుల మార్పు, ప్రధాన కార్యాలయాల మార్పు వంటి అంశాలను పరిశీలిస్తుంది. వీటితో పాటుగా డివిజన్లు, మండలాల అంశాలను కూడా పరిశీలిస్తుంది. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను కూడా ఉపసంఘం పరిశీలించి నివేదికను తయారు చేయనుంది. ఏపీలో పలు కొత్త జిల్లాల ఏర్పాటు, పేర్ల మార్పు, జిల్లాలు, మండలాలకు సంబంధించిన డిమాండ్‌లు తెరపైకి వచ్చాయి. ప్రధానంగా ప్రకాశం జిల్లాలో పశ్చిమ ప్రాంతాన్ని మార్కాపురం కొత్త జిల్లాగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ గత ఐదేళ్లుగా వినిపిస్తోంది. ఈ మేరకు ఎన్నికల ప్రచారంలో కూడా చంద్రబాబు కొత్త జిల్లా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. యర్రగొండపాలెం, కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు, దర్శి నియోజకవర్గాలు కలిపి జిల్లా ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది. ఈ అంశం కూడా ప్రస్తుతం తెరపైకి వచ్చింది. అన్నమయ్య జిల్లాకు సంబంధించి రాయచోటి కాకుండా రాజంపేట ప్రధాన కేంద్రంగా ఉండాలనే డిమాండ్ వినిపిస్తోంది. పశ్చిమ గోదావరి జిల్లాకు నర్సాపురాన్ని ప్రధాన కేంద్రంగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.. కానీ భీమవరాన్ని పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కేంద్రంగా ప్రకటించారు. ఇటు శ్రీసత్యసాయి జిల్లాకు సంబంధించి హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా చేయాలని ప్రజలు అడుగుతున్నారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కూడా ఇదే డిమాండ్ వినిపిస్తున్నారు. ప్రస్తుతం శ్రీసత్యసాయి జిల్లా ప్రధాన కేంద్రంగా పుట్టపర్తి ఉంది. కొత్త 26 జిల్లాల్లో ఒక గిరిజన జిల్లా ఉంటుందని చెప్పిన గత ప్రభుత్వం.. రెండు జిల్లాలను ప్రకటించింది.
పాడేరు ప్రధాన కేంద్రం అల్లూరి సీతారామరాజు.. పార్వతీపురం ప్రధాన కేంద్రంగా మన్యం జిల్లా ఏర్పాటైంది. రెవెన్యూ డివిజన్ల విభజనపై కూడా వినతులు వస్తు?న్నాయి. వీటితో పాటుగా పలు రెవెన్యూ డివిజన్లు, మండలాల అంశాలు కూడా తెరపైకి వచ్చాయి.. వాటిని సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు.


# ట్రబుల్ షూటర్ కోసం.. హైరానా!

నెల్లూరు, తెలంగాణ దిశ : విజయసాయి రెడ్డి విషయంలో జగన్ ఎటూ తేల్చుకోలేక పోతున్నారా? వైసీపీలోకి రీఎంట్రీ కి గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేకపోతున్నారా? అసలు వైసీపీ అధినేత మదిలో ఏముంది? సాయి రెడ్డి విషయంలో ఎలాంటి ఆలోచనతో ఉన్నారు? ఇప్పుడు పొలిటికల్ వర్గాల్లో ఇదే చర్చ నడుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పునాది నుంచి ఉన్నారు విజయసాయిరెడ్డి. అధినేత కష్టసుఖాల్లో సైతం పాలుపంచుకు న్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు అహర్నిశలు శ్రమించారు. అటువంటి నేత ఇటీవల పార్టీకి దూరమ య్యారు. ఇంతవరకు ఏ పార్టీలో కూడా చేరలేదు. అయితే ఇప్పుడు విజయసాయిరెడ్డిని పార్టీలోకి రప్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నా యని ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా అటు విజయసాయి రెడ్డికి, ఇటు జగన్మోహన్ రెడ్డికి మధ్య సన్నిహితంగా ఉన్న రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. అయితే విజయసాయిరెడ్డి పై కొంతమంది నేతల అభ్యంతరం ఉండడంతోనే జగన్ నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యం జరుగుతోందన్న ప్రచారం నడుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావంలో విజయసాయిరెడ్డి పాత్ర స్పష్టంగా ఉంది. సాయి రెడ్డి వైయస్సార్ కుటుంబ ఆడిటర్ గా ఉండేవారు. అలా జగన్మోహన్ రెడ్డికి దగ్గరయ్యారు. జగన్ తో పార్టీ అవినీతి ఆరోపణలు ఎదుర్కొ న్నారు. అవినీతి కేసుల్లో 16 నెలల పాటు జైలు జీవితం అనుభవించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుకు బీజం వేసింది విజయసాయిరెడ్డి అని అప్పట్లో టాక్ నడిచింది. అందుకు తగ్గట్టుగానే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడ్డారు విజయసాయిరెడ్డి. తొలిసారి పార్టీ అధికారంలోకి రాకపోయినా.. ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనా.. ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ చేసి.. పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కారణమయ్యారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తన హవాను చెలాయించారు. అయితే ఈ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఒక ప్రత్యేక పరిస్థితుల్లో బయటకు వెళ్లారు విజయసాయిరెడ్డి. అయితే ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది. పార్టీకి దారుణ
పరాజయం ఎదురయింది. కూటమి ప్రభుత్వ ఉక్కు పాదం మోపుతోంది. జగన్ చుట్టూ ఉన్న నేతలంతా అరెస్టు అయ్యారు. రాష్ట్రంలో ఇతర పార్టీల నుంచి సహకారం లేదు. జాతీయ స్థాయిలో సైతం మద్దతు తెలిపేవారు కరువయ్యారు.
జాతీయ పార్టీలతో లాబీయింగ్ చేసే నేత కూడా కనిపించకుండా పోయారు. విజయసాయిరెడ్డి లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. ఇదే విషయాన్ని జగన్ మోహన్ రెడ్డి సన్నిహిత నేత ఆయనకు గుర్తు చేసినట్లు తెలుస్తోంది. పార్టీలోకి విజయసా యిరెడ్డిని తీసుకొస్తే మంచిదని ఆయన సలహా ఇచ్చినట్లు సమాచారం. అయితే జగన్మోహన్ రెడ్డి మాత్రం ఈ విషయంపై ఏమీ మాట్లాడలేదని తెలుస్తోంది. అయితే ఏదైనా విషయాన్ని ముఖం మీద తేల్చేయడం జగన్ కు ఉన్న అలవాటు. దీంతో విజయసాయిరెడ్డి విషయంలో ఆలోచన చేస్తున్నట్లు అర్థమవుతోంది. అయితే విజయసాయిరెడ్డి విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోని చాలామంది నేతలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. మద్యం కుంభకోణం కేసులో సిట్ చర్యలను వేగవంతం చేసింది. నేతల అరెస్టు ప్రారంభమైంది. కేవలం విజయసాయిరెడ్డి ఇచ్చిన సమాచారంతోనే ప్రత్యేక దర్యాప్తు బృందం పట్టు బిగించిందన్న అనుమానాలు ఉన్నాయి. అటువంటి నేతను ఎలా పార్టీలోకి తీసుకుంటారని చాలామంది అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే జగన్మోహన్ రెడ్డి విజయసా యిరెడ్డి విషయంలో ఎలా అడుగు ముందుకు వేయాలో తెలియడం లేదు. అందుకే తన నిర్ణయాన్ని వాయిదా వేసినట్లు ప్రచారం నడుస్తోం ది. మొత్తానికి అయితే పరిస్థితులు చూస్తుంటే విజయసాయిరెడ్డి వైసీపీలోకి రీఎంట్రీ ఖాయమని తెలుస్తోంది.

# ట్రంప్ విపరీత ధోరణలకు సవాల్ విసరాలి


ట్రంప్ విపరీత ధోరణి ప్రపంచానికి పెను సవాల్ కానుంది. ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు చూస్తుంటే అమెరికాకు గులాంగిరీ చేయాలన్న ధోరణి కనిపిస్తోంది. వివిధ దేశాలపై అక్కసు వెళ్లగక్కడం, విపరీతంగా సుంకాలు విధించడం, మేం చెప్పినట్లు గానే నడచుకోవాలనడం, ఫలానాదేశంతో వాణిజ్యం చేయవద్దు, అమెరికా వచ్చే విద్యార్థులపై ఆంక్షలు పెట్టడం వంటివన్నీ పిచ్చోడి చేతిలో రాయిలా ఉన్నాయి. ఇంత దారుణంగా గతంలో ఏ రాజ్యాధినేతా వ్యవహరించలేదు. ఎవరు ఎవరితో వ్యాపార్యం చేయాలో నిర్ణయించ డానికి ట్రంప్ ఎవరు. మార్కెట్లో సరుకులు ఎక్కడ కొనాలన్నది ట్రంప్ ఆదేశిస్తే ఎలా? ఏ దేశమైనా తాను ఉత్పత్తి చేసే సరుకులను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుంది.
తనకు అవసరమైన వస్తువులను అనువైన ధరలకు ఇచ్చే దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. వ్యాపారా, వాణిజ్య పరంగా ఆయా దేశాలకు ఉన్న స్వేచ్ఛ ఇది. ఎక్కడి నుంచి ఎంతకు కొనాలో, సుంకాలు ఎంతెంత ఉండాలో ఏ దేశమూ ఏకపక్షంగా నిర్ణయి ంచజాలదు. అమెరికా ఆధిపత్య ధోరణి ఈ ప్రాథమిక నియమానికి భిన్నంగా ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే రష్యా అత్యంత చౌకగా ముడి చమురు, సహజ వాయువును సరఫరా చేస్తోంది. భారత్, చైనా తమ అవసరాలకు రష్యా నుంచి కొనుగోలు చేస్తున్నాయి. అమెరికా అనుంగు ఆయిల్ కంపెనీలకు ఇది నష్టదాయకంగా పరిణమించి ఉండవచ్చు.
దీంతో, రష్యాతో ఎలాంటి వాణిజ్య లావాదేవీలు జరిపినా ఊరుకునేది లేదని నెలరోజుల క్రితం అమెరికా హూంకరించింది. అమెరికా బెదరింపులకు అనుకూలంగా తలూపితే మన వ్యవసాయ, పాడి పరిశ్రమ రంగాలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది. పెట్రో ధరలు పెచ్చు పెరిగి, నిత్యావసరాలపైనా ఆ భారం పడుతుంది. ఇప్పటికే నిరుద్యోగం, అల్పాదాయాలు, అధిక ధరలతో సతమతమవుతున్న దేశ ప్రజానీకానికి ఇది మరింత దుర్భర స్థితిని కలిగిస్తుంది. కాబట్టి మోడీ ప్రభుత్వం దేశ సార్వభౌమత్వాన్ని నిలబెట్టేలా అమెరికాకు గట్టి సమాధానం చెప్పాలి. దేశ ప్రగతికి, ప్రజలకు నష్టం కలిగించే వాణిజ్య ఒప్పందాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదు. నష్టదాయక ఒప్పందాలకు లొంగకుండా గొంతెత్తాలి! అమెరికాను బ్యాన్ చేసే దాకా పోరాడాలి. ఇదే సందర్భంలో నాటో కూటమి సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే కూడా తీవ్రమైన పరిభాషతో మన దేశాన్ని హెచ్చరించాడు.
రష్యాతో వాణిజ్య వ్యాపారాలను వెంటనే నిలిపేయాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని బెదిరింపులకు తెగించాడు. ఒక సర్వ సత్తాక స్వతంత్ర దేశాన్ని ఇలా బెదిరించటానికి అతడికున్న హక్కు ఏమిటి. ఇలాంటి పెడ ధోరణులను సహించడం సరికాదు. ఆదిలోనే తుంచేయాలి. అంతేనా అంటే మనతో శత్రుత్వం పెంచుకున్న పాక్‌ను చేరదీయడం, దానికి ఆయుధ సంపత్తిని, ఆయిల్‌ను పంపడం, ఆర్థిక సాయం చేయడం పాముకు పాలు పోసి పెంచడం తప్ప మరోటి కాదు. అమెరికాలో ట్విన్ టవ్స్ కూల్చివేతను ట్రంప్ మరచినట్టు ఉన్నాడు.
పాక్‌ను పెంచి పోషిస్తున్న ట్రంప్‌కు గుణపాటం తప్పదు. ఒకపక్క మోడీ తానే ట్రంప్‌కు ప్రియమైన మిత్రుడైనట్టు పోజులిస్తుంటే– అమెరికా నుంచిఈతరహా పరోక్ష, ప్రత్యక్ష అదిలిం పులూ, ఒత్తిళ్లలో అర్థమేమిటన్న ది విశ్వేషించాలి. ఇలాంటి ధోరణులపై భారత్ తక్షణం స్పందించాలి. ఆధిపత్య ధోరణికి అహంకారమూ, అరాచకమూ తోడైతే ఎలా ఉంటుందో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరుతెన్నులను పరికిస్తే అర్థమవుతుంది. ట్రంప్‌ను మోసిన ఎలాన్ మస్క్‌నే మోసం చేసిన ఘనుడు ట్రంప్. ఎన్నికల ముందు మస్క్‌తో దోస్తానా కట్టి డబ్బులు ఖర్చు పెట్టించి ఇప్పుడు మస్క్‌కే మస్కా కొట్టాడంటే ట్రంప్ ఎంతటి ద్రోహియో అర్థం చేసుకోవాలి.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన



**మంథని, తెలంగాణ దిశ :** మంథని మండలం గాజులపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ సుధాకర్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించగా ప్రజల నుండి భారీ స్పందన లభించింది. శ్రీ వైద్య ఫౌండేషన్ సహకారంతో గ్రామస్తులకు షుగర్, బీపీ రోగ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేశారు. అలాగే కరీంనగర్ సన్ రైస్ ఆసుపత్రి వైద్య సిబ్బంది డాక్టర్ మేఘన గ్రామస్తులకు ఉచితంగా గుండె పరీక్షలు చేసి అవసరం ఉన్నవారికి ఉచిత మందుల పంపిణీ చేశారు. మంథనిలోని పటేల్ ఐ కేర్ ఆస్పత్రి వారు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయిస్తామని పేర్కొన్నారు. నిరుపేద ప్రజల ఆరోగ్య సమస్యలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న, శ్రీ వైద్య ఫౌండేషన్, అలాగే సన్ రైస్ ఆసుపత్రియాజమాన్యానికిమాజీ సర్పంచ్ సుధాకర్ మరియు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వైద్య ఫౌండేషన్ చైర్మన్ బుద్ధార్తి సతీష్ కుమార్, సన్ రైస్ ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ రాజేందర్, మార్కెటింగ్ ఎక్స్యూటివ్ తిరుపతి, డాక్టర్ మేఘన, ఆసుపత్రి మార్కెటింగ్ కోఆర్డినేటర్స్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఫాయిల్స్‌తో ప్రమాదమే!



ఆరోగ్యంపై శ్రద్ధ పెరగడంతో చాలామంది అల్యూమినియం పాత్రలను పక్కన పెట్టేస్తున్నారు. వీటిలో వంట చేసుకోవడం తగ్గిస్తున్నారు. అదే సమయంలో.. అల్యూమినియం ఫాయిల్స్‌ను ఎక్కువగా వాడుతున్నారు.

ముఖ్యంగా, ఆఫీస్ లంచ్ బాక్స్.. పిల్లల టిఫిన్ ప్యాక్ చేయడానికి వీటినే ఆశ్రయిస్తున్నారు. అల్యూమినియం ఫాయిల్ బాక్సులలో ఆహారాన్ని స్టోర్ చేసుకుంటున్నారు. అయితే, అల్యూమినియం పాత్రలో వండటం కన్నా.. ఇలా 'ఫాయిల్స్'లో ఆహారాన్ని ప్యాక్ చేయడం మరింత ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అల్యూమినియం పాత్రలతో పోలిస్తే.. ఫాయిల్స్ చాలా పలుచగా ఉంటాయి. వేడివేడి ఆహారపదార్థాలు, ఆమ్ల గుణం కలిగిన కూరగాయలను ప్యాక్ చేసినప్పుడు రసాయన చర్యకు గురవుతాయి. వీటిల్లోంచి ప్రమాదకర రసాయనాలు విడుదలై.. ఆహారంలో కలిసిపోతాయి. అవి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపిస్తాయని ఓ అధ్యయనం వెల్లడించింది.

ముఖ్యంగా మూత్రపిండ వైఫల్యం ఉన్న రోగులకు అల్యూమినియం ఎక్కువ ప్రమాదం కలిగిస్తుందట. ఈ ఖనిజం శరీరంలోకి ఎక్కువగా చేరడం వల్ల కండరాల బలహీనత, ఎముకల నొప్పి, మూర్ఛ వ్యాధులు, పిల్లల్లో ఎదుగుదల తగ్గడం మొదలైన సమస్యలు తలెత్తుతా యని అధ్యయనకారులు పేర్కొన్నారు. అంతేకాకుండా.. అల్జీమర్స్, పార్కిన్సన్స్, మల్టిపుల్ స్లెరోసిస్ వంటి నాడీ సంబంధ సమస్యల ప్రమాదం పెరిగే అవకాశం ఉన్నదని వెల్లడించారు. ముఖ్యంగా టమాట, నిమ్మలాంటి ఆమ్ల గుణం కలిగిన పదార్థాలను అల్యూమిని యం ఫాయిల్స్‌లో ప్యాక్ చేయవద్దని సూచిస్తున్నారు.

# హైదరాబాద్ వాసుల కష్టాలు తీరబోతున్నాయి

**హైదరాబాద్, తెలంగాణ దిశ :** విశ్వనగరం హైదరాబాద్‌లో అతిపెద్ద సమస్య ట్రాఫిక్.. డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో నగర వాసులు నరకం అనుభవిస్తున్నారు. చిన్నపాటి వర్షం పడినా కిలోమీటర్లకొద్ది ట్రాఫిక్ నిలిచిపోతోంది. గంటలకొద్ది రోడ్లపైనే ఉండాల్సిన పరిస్థితి. ఈ సమస్య పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వాలు ఫ్లై ఓవర్లు నిర్మస్తున్నాయి. మెట్రో విస్తరణకు కూడా ప్రణాళిక సిద్ధం చేస్తోంది. కానీ సమస్యకు శాశ్వత పరిష్కారం కావడం లేదు. ఈ క్రమంలో తాజాగా కేబీఆర్ పార్కు చుట్టూ ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మాణం చేపట్టాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) సన్నాహాలు చేస్తోంది. అయితే, ఈ ప్రాజెక్టులు పార్కు ఈకో సెన్సిటివ్ జోన్ (ఈఎస్‌జెడ్)పై ప్రభావం చూపే అవకాశం, చెట్ల తొలగింపు అంశంపై జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు సరికొత్త డిజైన్లతో పనులు చేపట్టేందుకు జీహెచ్‌ఎంసీ సిద్ధమవుతోంది. కేబీఆర్ పార్కు చుట్టూ ఆరు కూడళ్ల వద్ద ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు పైవంతెనలు, అండర్ పాస్‌ల నిర్మాణం జరగనుంది. ఈ ప్రాజెక్ట్ కోసం 307 ఆస్తుల సేకరణ అవసరమని, ఈ ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. ఈ అభివృద్ధి పనులు నగరంలో రవాణా సౌలభ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా ఉన్నప్పటికీ, పర్యావరణ ప్రభావంపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వం రూపొందించిన వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం(ఎస్ఆర్‌డీపీ) డిజైన్లు ఈఎస్‌జెడ్‌ను దెబ్బతీసే అవకాశం ఉండటంతో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త డిజైన్లను రూపొందించింది. కొత్త డిజైన్ల ప్రకారం, పైవంతెనలు, అండర్‌పాస్‌ల నిర్మాణం కోసం 1,942 చెట్లను తొలగించాల్సి ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఈ చెట్లలో సగం వృక్షాలను వేరే ప్రాంతాల్లో తిరిగి నాటే ప్రణాళిక ఉన్నట్లు ముఖ్య ఇంజినీరు భాస్కర్‌రెడ్డి తెలిపారు. అయినప్పటికీ, ఈ పెద్ద ఎత్తున చెట్ల తొలగింపు కేబీఆర్ పార్కు యొక్క జీవవైవిధ్యంపై, స్థానిక వాతావరణంపై గణనీయమైన ప్రభావం చూపవచ్చనే ఆందోళనలు ఉన్నాయి. పార్కు చుట్టూ ఉన్న ఈఎస్‌జెడ్ హైదరాబాద్‌లో పర్యావరణ సమతులతకు కీలకమైన ప్రాంతంగా ఉంది. చెట్ల తొలగింపు, నిర్మాణ పనుల వల్ల గాలి కాలుష్యం, ఉష్ణోగ్రత పెరుగుదల వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కంటోన్‌మెంట్ నియోజకవర్గంలో ఏఓసీ (ఆర్మీ ఆర్డినెన్స్ కార్ప్స్) రోడ్లు తరచూ రక్షణ శాఖ మూసివేస్తోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు 6 కి.మీ. పొడవైన ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి టెండర్లు పిలిచారు. ఈ కారిడార్ పూర్తయితే, మల్కాజ్‌గిరి సికింద్రాబాద్ మధ్య రాకపోకలు ఏఓసీ రోడ్లపై ఆధారపడకుండా సాగనున్నాయి. మొత్తంగా ఈ ప్రాజెక్టులు ట్రాఫిక్ సమస్యను చాలా వరకు పరిష్కరిస్తాయని అంచనా. అయితే నిర్మాణం పూర్తయ్యే వరకూ సమస్య మరింత ఇబ్బందిగా మారుతుంది.

# మీకు ఊలాంగ్ టీ గురించి తెలుసా..?

## దీన్ని తాగితే ఎన్ని లాభాలు కలుగుతాయంటే..?



మనకు తాగేందుకు అనేక రకాల హెర్బల్ టీలు అందుబాటులో ఉన్నాయి. సాధారణ టీ, కాఫీలకు బదులుగా హెర్బల్ టీలను తాగితే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. కనుకనే చాలా మంది ప్రస్తుతం హెర్బల్ టీలను సేవిస్తున్నారు. అయితే వాటిల్లో ఊలాంగ్ టీ కూడా ఒకటి. ఇది సంప్రదాయ చైనీస్ హెర్బల్ టీ. గ్రీన్ టీ కన్నా అధిక మొత్తంలో యాంటీ ఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది. ఈ టీని రోజూ సేవిస్తుంటే అనేక లాభాలను పొందవచ్చు. ఊలాంగ్ టీ కూడా మనకు మార్కెట్‌లో లభిస్తుంది. రోజూ మీరు తాగే టీ, కాఫీలకు బదులుగా ఈ టీనిఒక కప్పుమోతాదులో తాగండిచాలు, అనేకలాభాలను పొందవ చ్చు. ఊలాంగ్ టీలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి మనల్ని అనేక రోగాల నుంచి బయట పడేస్తాయి. అనారోగ్య సమస్యలను తగ్గిస్తాయి. ఇన్ఫెక్షన్ల నుంచి బయట పడేలా చేస్తాయి. ఊలాంగ్ టీని రోజూ తాగాలని పోషకాహార నిపుణులు సైతం సూచిస్తున్నారు.

బరువు తగ్గేందుకు..: ఊలాంగ్ టీని తాగితే శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. ఫలితంగా కొవ్వు కరుగుతుంది. అధికంగా బరువు ఉన్నవారు ఈ టీని రోజూ తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ముఖ్యంగా పొట్ట దగ్గర ఉండే కొవ్వు కరుగుతుంది. ఊలాంగ్ టీలో పాలిఫినాల్స్, ఈజీసీజీ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి కొవ్వును కరిగించడంలో సహాయం చేస్తాయి. కనుక బరువు తగ్గాలని చూస్తున్నవారు ఈ టీని సేవిస్తుంటే ఉపయోగం ఉంటుంది. ఊలాంగ్ టీలో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కాటెకిన్స్, థియాఫ్లేవిన్స్ ఈ టీలో ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీని వల్ల ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. శరీరంలో అంతర్గతంగా, బాహ్యంగా ఉండే వాపులు తగ్గిపోతాయి.

గుండె ఆరోగ్యానికి..: ఊలాంగ్ టీని సేవించడం వల్ల గుండె జబ్బుల ముప్పు తగ్గుతుంది. ఈ టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ పెరిగేలా చేస్తాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. ఈ టీలో ఎల్-థియానైన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఒత్తిడి, ఆందోళనను తగ్గించి మనస్సు ప్రశాంతంగా మారేలా చేస్తుంది. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఊలాంగ్ టీని తాగడం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మరింత మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ఈ టీలో అధికంగా ఉండే పాలిఫినాల్స్ రక్తంలో గ్లూకోజ్ లెవల్స్ వేగంగా పెరగకుండా చూస్తాయి. దీని వల్ల డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఎముకల ఆరోగ్యానికి..: ఊలాంగ్ టీని తాగడం వల్ల ఎముకల సాంద్రత పెరిగి ఎముకలు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. ఈ టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వృద్ధాప్యంలో ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల సంబంధిత వ్యాధులు రాకుండా చూస్తాయి. ఊలాంగ్ టీలో పాలిఫినాల్స్, ఫ్లోరైడ్ అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి నోట్లో ఉండే బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. అలాగే దంతక్షయం నివారించబడుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ఊలాంగ్ టీని రోజుకు కప్పు తాగితే చాలు, ఎక్కువ మొత్తంలో తాగాల్సిన పనిలేదు. దీన్ని గోరు వెచ్చగా ఉన్నప్పుడే తాగాలి.

# బీఎస్పీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కృషి చేయాలి




**పెద్దపల్లి, తెలంగాణ దిశ :** బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రానున్న స్థానిక ఎన్నికలలో విజయం సాధించడమే లక్ష్యంగా కృషి చేయాలని నియోజకవర్గ అధ్యక్షుడు బొంకురి దుర్గయ్య పిలుపుని చ్చారు. పెద్దపల్లిలో ని బీఎస్పీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్‌ఛార్జి పేగ నరేష్, జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య హాజరై మాట్లాడుతూ బీఎస్పీ ని మరింత బలోపేతం చేయడానికి వెంటనే మండల, సెక్టార్, బూత్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేసి రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయా లను, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతున్న తీరును ప్రజలకు వివరించాలని నేతలు కోరారు. అలాగే, బీసీ ప్రజలను మోసం చేయడానికి ఇతర పార్టీలు పడుతున్న కుట్రలను కూడా ప్రజలకు తెలియజేయా లని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, వెంటనే బీసీ జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు అమలు చేసి, వాటిని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు, జిల్లా సీనియర్ నాయకులు గొట్టే రాజు, పొగుల ఆనంద్, పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి సిపెల్లి కొమురయ్య, రామగుండం ఇన్‌ఛార్జి జింక ఉదయ్, కోశాధికారి మల్లరపు రవికుమార్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిల్ల శారదా, బీవీపీ జిల్లా కమిటీ సభ్యులు మచ్చ రాహుల్, మచ్చ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# రష్యా నుంచి మీరూ కొంటున్నారుగా.. నీళ్లు నమిలిన ట్రంప్!

వాషింగ్టన్: రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, అదే సమయంలో తమ దేశం రష్యా నుంచి చేస్తున్న దిగుమతులపై మాత్రం ఆశ్చర్యకరమైన సమాధానం ఇచ్చారు. రష్యా నుంచి అమెరికా కూడా యురేనియం, ఎరువులు వంటివి కొనుగోలు చేస్తోందన్న భారత వాదనపై స్పందిస్తూ, "ఆ విషయం గురించి నాకు ఏమీ తెలియదు. దానిపై నేను ఒకసారి చెక్ చేయాలి" అని బదులిచ్చారు. ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా చర్చనీయాంశమయ్యాయి. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లను నిలిపివేయాలని, లేదంటే భారత ఉత్పత్తులపై భారీగా టారిఫ్‌లు (సుంకాలు) పెంచుతామని డొనాల్డ్ ట్రంప్ ఇటీవల హెచ్చరించారు. "రాబోయే 24 గంటల్లోనే ఈ నిర్ణయం తీసుకోవచ్చు" అని ఆయన వ్యాఖ్యానించడం ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచింది. రష్యా యుద్ధానికి భారత్ పరోక్షంగా నిధులు సమకూరుస్తోందని ఆయన ఆరోపించారు. అయితే, ట్రంప్ హెచ్చరికలపై భారత విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. అమెరికా, ఐరోపా దేశాల ద్వంద్వ వైఖరిని తీవ్రంగా తప్పుబట్టింది. ఒకవైపు భారత్‌ను విమర్శిస్తూనే, మరోవైపు అమెరికా స్వయంగా రష్యా నుంచి యురేనియం హెక్సాఫ్లోరైడ్, పల్లాడియం, ఎరువులు, రసాయనాలు వంటి కీలక ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటోందని భారత్ ఎత్తి చూపింది. ఈ నేపథ్యంలోనే ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ట్రంప్ పైవిధంగా స్పందించారు. తమ దేశ జాతీయ ప్రయోజనాలు, ఆర్థిక భద్రతను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఉక్రెయిన్ సంక్షోభం తర్వాత పాశ్చాత్య దేశాలు విధించిన ఆంక్షల కారణంగానే తాము రష్యా నుంచి చమురు కొనాల్సి వస్తోందని గుర్తు చేసింది. ప్రపంచ ఇంధన మార్కెట్లను స్థిరీకరించేందుకు తొలుత అమెరికాయే తమను ప్రోత్సహించిందని కూడా భారత్ వాదించింది. ఈ ఆరోపణలు, ప్రత్యారోపణల నడుమ ట్రంప్ వ్యాఖ్యలు వాణిజ్యం, ఇంధన భద్రత, భౌగోళిక రాజకీయాల మధ్య ఉన్న సంక్లిష్టతను మరోసారి వెలుగులోకి తెచ్చాయి.

# పోలీస్ స్టేషన్ కు చేరిన టీచర్ల రచ్చ..!

**అదిలాబాద్, తెలంగాణ దిశ :** విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే విద్యాశాఖ వివాదాస్పదంగా మారుతుంది. జిల్లాలో విద్యాశాఖ పరిపాలన తీరుపై విద్యా వర్గాల్లో చర్చ జరుగుతుంది. పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా విద్యాశాఖ పనితీరులో మార్పు రాకపోగా పరస్పరం ఫిర్యాదులతో పంచాయితీ పోలీస్ స్టేషన్ వరకు చేరుకోవడం చేరడం విద్యాశాఖకు తీరని మచ్చగా మారుతుంది. జిల్లా విద్యాశాఖ అధికారి అందులో పని చేసే మరో అధికారి తమను కులం పేరుతో దూషించారని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నేత పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీ చట్టం కింద ఫిర్యాదు చేయడం వివాదాలకు మరింత ఆద్యం పోసింది జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖ పనితీరు రెండేళ్ల నుంచి ఏదో ఒక అంశం వివాదాస్పదంగా మారడంతో విద్యార్థుల భవిష్యత్తు విద్య అమలు తీరుపై ప్రభావాన్ని చూపెడుతుంది. గత ఏడాది విద్యా శాఖలో పనిచేసే ఉపాధ్యాయులు బిట్కాయిన్ వ్యాపారంలో చిక్కి ఐదుగురు అరెస్టు వరకు వెళ్లడం రాష్ట్రంలోని చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసింది 756 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి ఇందులో ప్రాథమిక పాఠశాలలు ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో తెలుగు ఇంగ్లీషు ఉర్దూ మరాఠీ మీడియం పాఠశాలలు ఉండగా పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు కొందరు సదరు విధులకు హాజరు కాకుండా సంఘాల పేరుతో బయట వ్యాపారం చేస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. అప్పటి కలెక్టర్ ఉపాధ్యాయులకు ప్రతిరోజు లైన్ లోకేషన్ ఏర్పాటు చేసినప్పటికీ ఇటీవలే దాన్ని అమలు చేయకపోవడంతో జిల్లాలు ఉపాధ్యాయులు మారుమూల ప్రాంతాల్లో బడులకు దుమ్మా కొడుతూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్నట్టు విద్యాశాఖ అధికారులు తెలుపుతున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న అధికారితీరుపై సంఘాలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు ప్రచారం జరుగుతుంది. జిల్లా విద్యాశాఖ అధికారి పాఠశాలలను తనిఖీ చేసుకున్నప్పటికీ ఫలితాల్లో కూడా ఎలాంటి మార్పు కనిపించలేదు. రెండేళ్లుగా పదవ తరగతిలో నిర్మల్ జిల్లా రాష్ట్రస్థాయిలోని ప్రథమ స్థానంలో నిలపగా ఈ విద్యాశా ఖ అధికారి పని తీరు కారణంగా ఆస్థానం 15కు పడిపోయిందని విద్యాశాఖ అధికారులు పేర్కొంటున్నారుఇటీవలి నిర్వహించిన ఉపాధ్యాయుల సర్దుబాటులో విద్యాశాఖ అధికా రులు నిబంధనలకు వ్యతిరేకంగా సర్దుబాటు ప్రక్రియ వారు అనుకున్న వారికి చేసినట్టు చర్చ జరుగుతుంది. కొందరు ఉపాధ్యాయుల సంఘాల నేతల డిమాండ్ ను బట్టి వారికి అనుకూలమైన టీచర్లకు సర్దుబాటులో అవకాశం కల్పించారు కుంటాల మండలంలోని కల్లూరు లో ఇద్దరు ఉపాధ్యాయులను వేరే పాఠశాలకు సర్దుబాటు చేయడంతో పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చేసిన సంగతి తెలిసింది భైంసా మండలంలోని ఓ గ్రామంలో ఇద్దరు ఉపాధ్యాయులను వేరే పాఠశాల పంపడంతో వారు పాఠశాలకు తాళం వేశారు నిర్మల్ మండలంలోని తల్విదా గ్రామంలో పనిచేస్తున్న ఉపాధ్యాయ సంఘ నేతకు నిర్మల్ పట్టణంలోని కస్బా స్కూలుకు డిప్రెషన్ పై ఓరల్ రూపంలో పంపడంతో ఆ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నట్టు తెలిసింది. జిల్లాలో మొత్తం 138 మందిని విద్యా శాఖ సర్దుబాటు చేయగా కొన్ని పాఠశాలలో విద్యార్థులు ఉన్నప్పటికీ విద్యాశాఖ దాన్ని పరిగణలోకి తీసుకోకుండా అక్కడ ఉపాధ్యా యులను వేరే పాఠశాలకు డిప్యూటేషన్ పంపడంపై విమర్శలు వస్తున్నాయి. మారుమూల పాఠశాలలు పనిచేసే ఉపాధ్యాయులు సర్దుబాట్లు బాగుందా మైదాన ప్రాంత పాఠశాలకు డిప్యూటేషన్ లపై పంపడంపై కొన్ని ఉపాధ్యాయ సంఘాల నేతలు తీవ్రంగా మండిప డుతున్నాయి. కొన్ని సంఘాల ఉపాధ్యాయుల కు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారని వారు డిఓపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో బాగానే మూడు రోజుల క్రితం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఉపాధ్యాయ నేతతో గొడవ జరిగి వివాదం ఏర్పడి పోలీస్ స్టేషన్ వరకు చేరుకుంది. ఉపాధ్యాయ సంఘ నేతపై జిల్లా విద్యాశాఖ అధికారి కలెక్టర్ ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేయడంతో ఆ నేత తలను కులం పేరుతో దూషించారని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కింద లిఖితపూర్వకంగా పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించడం విద్యాశాఖ గాడి తప్పుతున్నందుకు ప్రత్యేక నిదర్శనంగా చెప్పవచ్చు. విద్యాశాఖ అధికారి కూడా కొన్ని విషయాల్లో తాను చెప్పింది విదంగా కొన్ని ఉపాధ్యాయులను మానసికంగా వేధిస్తున్నారని కొందరు ఆరోపిస్తున్నారు. దీంతో ప్రతిరోజు డీఈవో కార్యాల యంలో ఏదో ఒక పంచాయతీ నడుస్తుంది. కేజీబీవీ పాఠశాల తనిఖీల్లో కూడా కొందరికి అన్యాయం చేశారని కొందరు తప్పులు చేసిన పట్టించుకోవడంలేదని విద్యాశాఖ అధికారులు పేర్కొంటున్నారుజిల్లా లో విద్యాశాఖ పనితీరు వివాదాలకు కేంద్ర బిందువు కావడంతో కావడం తో ఆ ప్రభావం ఆ ప్రభావం అటు ఉపాధ్యాయులపై ఇటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులపై పడుతుంది. ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు అందరూ పేద విద్యార్థులకు కావడంతో ప్రభుత్వ పాఠశాల బలోపిత చేసినందుకు జిల్లా కలెక్టర్ వెంటనే చర్య తీసుకోవాలి. పాఠశాలలో నిరంతరంగా తనిఖీలు చేస్తున్న కలెక్టర్ అక్కడి లోపాలను గుర్తించినప్పటికీ చర్యలు చేపట్టడంలో కొంత జాప్యం చేయడం వలన విద్యాశాఖలో వివాదాలు రోజురోజుకు వివాదాలు ముదురుతు న్నాయి. జిల్లా విద్యాశాఖ అధికారి పైనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు ఫిర్యాదు వచ్చిన నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ పనితీరుపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సాధించాలి కొందరు ఉపాధ్యాయులు సంఘాల పేరుతో రాజకీయం చేసి విద్యాశాఖను పక్కదారి పట్టించేందుకు కుట్ర పన్నుతున్న వారిపై దృష్టి సారించి చర్యలకు పూనుకుంటూనే విద్యాశాఖ గాడిలో పడే అవకాశం ఉంది. జిల్లా విద్యాశాఖలో పనిచేస్తున్న జిల్లా అధికారులతో పాటు కొందరు అధికారు ల తీరుపై కూడా ప్రత్యేక దృష్టి విద్యా శాఖను గాడిలో పెడితేనే విద్యార్థులకు న్యాయం జరుగుతుందని ప్రజలు కోరుతున్నారు. అధికా రులు ఏమి స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

## ఫెడ్ చైర్మన్ కీలక ప్రకటన: బంగారం ధరల్లో ఊహించని మార్పు..



బంగారం ధరలు పెరగడానికి లేదా తగ్గడానికి పలు కారణాలు ఉన్నాయి. ఇందులో ద్రవ్యోల్బణం, జీడీపీ, అంతర్జాతీయ పరిణామాలు (భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు) ఉన్నాయి. ముఖ్యంగా అమెరికాలో జరిగే అనేక అంశాలు గోల్డ్ రేట్లను ప్రభావితం చేస్తాయి. భవిష్యత్తును ఎలా నిర్ణయిస్తాయో తెలియడం లేదు. ఈ కారణంగానే ఫెడ్ వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు. అయితే సెప్టెంబర్‌లో ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని చెబుతున్నారు. వచ్చే నెలలో జరగనున్న అమెరికా సెంట్రల్ బ్యాంక్ సమావేశంలో ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ 'జెరోమ్ పావెల్' వడ్డీ రేటు తగ్గింపుకు అవకాశం ఉందని సంకేతాలిచ్చారు. యూఎస్ ఫెడ్ వడ్డీ రేట్లు, డాలర్ విలువ, డొనాల్డ్ ట్రంప్ సుంకాల కారణంగా పసిడి ధరలు మారుతూ ఉంటాయి. కాగా ఇప్పుడు బంగారం ధరలలో కీలక మార్పుకు కారణమయ్యే ఒక ప్రకటన వచ్చింది. నిజానికి ఫెడ్ వడ్డీ రేట్లను పెంచితే.. యూఎస్ డాలర్ డిమాండ్ పెరుగుతుంది. డాలర్ వాల్యూ పెరిగితే.. బంగారం కొనుగోలు చేసేవారి సంఖ్య కొంత తగ్గుతుంది. ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గితే.. డాలర్ విలువ తగ్గి, బంగారానికి డిమాండ్ పెరు గుతుంది. కొంత కాలంగా.. ఫెడ్ వడ్డీ రేట్లను స్థిరంగానే ఉంచుతున్నారు. దీంతో బంగారం ధరల్లో ఊహించని మార్పు కనిపించలేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గించాలని సూచించారు. కానీ ట్రంప్ విధిస్తున్న సుంకా లు.. భవిష్యత్తును ఎలా నిర్ణయిస్తాయో తెలియడం లేదు. ఈ కారణంగానే ఫెడ్ వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు. అయితే సెప్టెంబర్‌లో ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని చెబుతున్నారు. వచ్చే నెలలో జరగనున్న అమెరికా సెంట్రల్ బ్యాంక్ సమావేశంలో ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ 'జెరోమ్ పావెల్' వడ్డీ రేటు తగ్గింపుకు అవకాశం ఉందని సంకేతాలిచ్చారు. ఇది ఉద్యోగ మార్కెట్‌కు నష్టాలు తెస్తుందని, ద్రవ్యోల్బణం ముప్పు కూడా ఉండదని పేర్కొన్నారు. అయినప్పటికీ వడ్డీ రేట్లను తగ్గించాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయని అన్నారు. దీంతో డాలర్ విలువ ఒక్కసారిగా పతనమైంది. దీంతో బంగారం ధరలు ఊహించి నట్లుగానే పెరిగాయి. ఫెడ్ సమావేశం సెప్టెంబర్ 16, 17న జరగ నుంది. ఇక భారతదేశంలో కూడా బంగారం ధరలు ఊహకందని రీతిలో శనివారం (ఆగస్టు 23) గరిష్టంగా రూ. 1090 పెరిగింది. దీంతో 24 క్యారెట్స్ గోల్డ్ ధర రూ. 1,01,620 (10 గ్రా)కు చేరింది. 22 క్యారెట్స్ గోల్డ్ రేటు రూ. 1000 పెరిగి రూ. 93150 (10 గ్రా)కు చేరింది. కేజీ వెండి ధర రూ. 1,30,000లకు చేరింది.

# బ్యాంకు రుణాలకు సిబిల్ స్కోరు తప్పనిసరి కాదు: కేంద్రం స్పష్టత

బ్యాంకు రుణాలకు సంబంధించి కేంద్రం కీలక ప్రకటన చేసింది. మొదటిసారి రుణం తీసుకునే బ్యాంకు రుణాలకు కనీస సిబిల్ స్కోరు అవసరం లేదని ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరీ లోక్‌సభ సమావేశాల్లో ఈ విషయాన్ని ధృవీకరించారు. మొదటిసారి దరఖాస్తు చేసుకునే వారికి క్రెడిట్ స్కోరు తక్కువ లేదా సున్నా ఉన్నప్పుడు బ్యాంకులు రుణ దరఖాస్తులను తిరస్కరించలేవని మంత్రి పేర్కొన్నారు. దీనికి సంబంధించి 2025, జనవరి 6 నాటి భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) మాస్టర్ డైరెక్షన్‌లో క్రెడిట్ సంస్థలకు సూచనలు జారీ అయ్యాయి. మొదటిసారి రుణం తీసుకునే వారి దరఖాస్తులను క్రెడిట్ హిస్టరీ లేని కారణంతో తిరస్కరించకూడదని ఆదేశాలు ఉన్నాయి. అంతేకాకుండా రుణ దరఖాస్తులకు కనీస క్రెడిట్ స్కోర్ అనేది ఏమీ ఆర్‌బీఐ నిర్దేశించలేదని మంత్రి స్పష్టం చేశారు. అయితే, మొదటిసారి రుణగ్రహీతలకు సిబిల్ స్కోర్ తప్పనిసరి కాకపోవచ్చు, కానీ ఇప్పటికీ బ్యాంకులు ఆయా రుణ దరఖాస్తుల విషయంలో తగిన శ్రద్ధ వహించాలని, దరఖాస్తుదారుల గురించి తనిఖీ నిర్వహించాలని ఆర్థిక మంత్రిత్వ శాఖ కోరింది. ఈ తనిఖీలలో క్రెడిట్ హిస్టరీ, పేమెంట్ హిస్టరీ, ఆలస్యంగా చేసిన రీపేమెంట్లు, రుణాల సెటిల్మెంట్లు, రైటాఫ్ వంటి వివరాలను చూడాలని పేర్కొంది.





## డేటా కాపీ, డీక్రిప్ట్ చేయకుండా స్టార్‌లింక్‌కు ప్రభుత్వ అనుమతులు




విదేశాలలో భారతీయ డేటాను కాపీ, డీక్రిప్ట్ చేయకపోవడం వంటి భద్రతా షరతులతో సహా దేశీయ చట్టాలను పాటించడానికి స్టార్‌లింక్ కంపెనీ అంగీకరించిన తర్వాత ప్రభుత్వం అనుమతులు ఇచ్చినట్టు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. అంతేకాకుండా విదేశాలలో ఏర్పాటు చేసిన ఏదైనా వ్యవస్థలో భారతీయ వినియోగదారుల ట్రాఫిక్ రూటింగ్ నిషేధానికి కూడా కంపెనీ అంగీకరించింది. భద్రతా పరిస్థితుల దృష్ట్యా భారత్‌లో ఎర్త్ స్టేషన్ గేట్‌వేలను ఏర్పాటు చేయడం కూడా తప్పనిసరి అని మంత్రి తెలిపారు. ఈ ఎర్త్ స్టేషన్ గేట్‌వేల ద్వారా ఉపగ్రహం నుంచి వినియోగదారులకు ఇంటర్నెట్ నేరుగా మళ్లించడం వీలవుతుంది. అన్ని శాటిలైట్ ఇంటర్నెట్ కంపెనీలకు వర్తించే భద్రతా సూచనలతో సహా నిబంధనలు, షరతులకు అంగీకరించిన తర్వాతే స్టార్‌లింక్‌కు టెలికమ్యూనికేషన్స్ విభాగం(డీఓటీ) యూనిఫైడ్ లైసెన్స్(యూఎల్) మంజూరు చేసిందన్నారు. దేశంలో ఎర్త్ స్టేషన్ గేట్‌వేలను ఏర్పాటు చేయడం ద్వారా ఉపగ్రహ ఆధారిత కమ్యూనికేషన్ సేవలలో డేటాను కాపీ చేయడం, డీక్రిప్షన్ చేయడం సాధ్యపడదు. దేశం వెలుపల ఉన్న ఏసిస్టమ్ లేదా సర్వర్‌కు యూజర్ ట్రాఫిక్ పంపడం కుదరదని మంత్రి వివరించారు. ఉపగ్రహ ఆధారిత కమ్యూనికేషన్ సేవలను అందించడానికి స్పెక్ట్రమ్ ధరలతో సహా స్పెక్ట్రమ్ కేటాయింపు నిబంధనలు, షరతులపై టెలికాం శాఖ టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) నుంచి సిఫార్సులను కోరిందని చెప్పారు.

## మరోసారి ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ డౌన్.. హైదరాబాద్ లోనూ ఫిర్యాదుల వెల్లువ

భారత దేశంలో రెండో అతిపెద్ద టెలికాం సర్వీస్ ప్రొవైడర్ అయిన ఎయిర్ టెల్ నెట్ వర్క్ మరోసారి డౌన్ అయింది. ఎయిర్ టెల్ సేవలకు అంతరాయం కలిగిందని ఆదివారం భారీ సంఖ్యలో వినియోగదారులు సోషల్ మీడియాలో ఫిర్యాదులు చేస్తున్నారు. ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్ సహా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఇవాళ ఉదయం నుంచే నెట్ వర్క్ సమస్యలు ఎదుర్కొంటున్నామని నెటిజన్లు పోస్టులు చేస్తున్నారు. చాలామంది కాల్స్ చేయలేకపోతున్నామని మొబైల్ డేటా, వైఫై సేవలు వినియోగించుకోలేపోతున్నామని ఎక్స్ వేదికగా అసహనం వ్యక్తం చేస్తూ పోస్టులు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉదయం 10 గంటల తర్వాత ఈ ఇబ్బందులు మొదలైనట్లు తెలుస్తోంది. అయితే మధ్యాహ్నం 12:27 గంటల వరకు డౌన్ డిటెక్టర్ వెబ్ సైట్ లో 6,905 మంది ఫిర్యాదు చేశారు. 52 శాతం మంది సిగ్నల్ రావడం లేదని ఫిర్యాదు చేయగా, 31 శాతం మంది మొబైల్ ఇంటర్నెట్ ఉపయోగించుకోలేకపోతున్నామని మరో 17 శాతం మంది టోటల్ బ్లాక్ ఔవుట్ అయిందని ఫిర్యాదు చేశారు. ఇక గత వారం కూడా ఎయిర్ టెల్ నెట్ వర్క్ దేశంలోని పలు ప్రాంతాల్లో డౌన్ అయింది. తరచుగా నెట్ వర్క్ ఇష్యూస్ రావడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నామని నెటిజన్లు కష్టమర్లు మండిపడుతున్నారు.




## మోసపూరిత పథకాల పట్ల జాగ్రత్త: సెబీ హెచ్చరిక




మోసపూరిత ట్రేడింగ్ పథకాల విషయంలో అప్రమత్తంగా ఉండాలంటూ ఇన్వెస్టర్లను సెబీ హెచ్చరించింది. విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల ద్వారా (ఎఫ్‌పీఐలు) స్టాక్ మార్కెట్లో పెట్టుబడులకు అవకాశం కల్పిస్తామంటూ సోషల్ మీడియా సందేశాలు, మొబైల్ అప్లికేషన్లపై చేసే ప్రచారం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఆ తరహా పథకాలు చట్టవిరుద్ధమైనవంటూ.. వీటికి సెబీ ఆమోదం లేనట్టు స్పష్టం చేసింది. వాట్సాప్, టెలిగ్రామ్ లేదా ఇతర యాప్‌లపై ఎఫ్‌పీఐల రూపంలో పెట్టుబడుల అవకాశాలు కల్పిస్తామన్న మోసపూరిత పథకాలకు దూరంగా ఉండాలని కోరింది. ఇనిస్టిట్యూషనల్ ట్రేడింగ్ ఖాతాలు, తక్కువ ధరలకే ఐపీవోలు, ఐపీవోల్లో కచ్చితమైన కేటాయింపులు అంటూ తప్పుదోవ పట్టించే క్లెయిమ్‌లను నమ్మొద్దని సూచించింది. భారత్‌లో నివసించే పౌరులకు ఎఫ్‌పీఐ పెట్టుబడుల మార్గం అందుబాటులో ఉండదని గుర్తు చేసింది. ఆయా సంస్థలకు రిజిస్ట్రేషన్ ఉందా? లేదా అన్నది సెబీ వెబ్‌సైట్ నుంచి తెలుసుకోవచ్చని తెలిపింది.

## ఐపీవో నిధుల సమీకరణకు కోత..!




ఇటీవల తిరిగి ప్రైమరీ మార్కెట్లు జోరందుకున్నప్పటికీ పలు కంపెనీలు ఐపీవో నిధుల సమీకరణకు కోత పెడుతున్నాయి. సెకండరీ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితి, పెట్టుబడులకు పలు అవకాశాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు సైతం అంతగా ఆసక్తి చూపకపోవడంవంటి అంశాలు ప్రభావం చూపుతున్నట్లు విశ్లేషకులు పేర్కొన్నారు. నిజానికి ప్రస్తుత కేలండర్ ఏడాది (2025)లోపలు అన్‌లిస్టెడ్ కంపెనీలు పబ్లిక్ ఇష్యూ చేపట్టేందుకు క్యూ కడుతున్నాయి. ఇందుకు అనుగుణంగా క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ప్రాథమిక ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేస్తున్నాయి. అనుమతులు సైతం పొందుతున్నాయి. అయితే జనవరి మొదలు ప్రపంచ దేశాలపై అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ అదనపు సుంకాలను విధిస్తుండటంతో సెంటిమెంటు బలహీనపడినట్లు మార్కెట్ నిపుణులు పేర్కొన్నారు. ప్రధానంగా భారత్ ఎగుమతులపై ఇటీవల 50 శాతంవరకూ టారిఫ్‌లను ప్రకటించడంతో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు తెలియజేశారు.

## క్వాలిటీ ఉంటే చాలు.. ఇల్లు కొనేందుకు సిద్ధం!



ఆధునిక సదుపాయాలు లేకపోయినా పర్వాలేదు.. ఆట స్థలాలకు స్థానం కల్పించకున్నా ఇబ్బంది లేదు.. విస్తీర్ణం తక్కువైనా నో ప్రాబ్లం.. అందుబాటు ధరతో పాటు నిర్మాణంలో నాణ్యత ఉంటే చాలు నగరంలో ఇల్లు కొనేందుకు చాలామంది సిద్ధంగా ఉన్నట్లు ఓ ప్రాపర్టీ పోర్టల్ సర్వే తెలిపింది. సామాన్య, మధ్యతరగతి కొనుగోలుదారులను దృష్టిలో పెట్టుకొని అందుబాటు ప్రాజెక్టలను నిర్మించాలని సూచించింది. మన దేశంలోని నగరాలు, పట్టణాల్లో సుమారు 3 కోట్ల దాకా ఇళ్లు అవసరమవుతాయి. దీంతో బడా డెవలపర్లూ అందుబాటు గృహాల వైపు దృష్టిసారించారు. ఆర్థిక మాంద్యం కారణంగా ప్రవాస భారతీయులు, ఐటీ ఉద్యోగుల కొనుగోళ్లు ఆశించిన స్థాయిలో లేవు. దీంతో తక్కువ విస్తీర్ణం కలిగిన ఇళ్లకు, స్థానిక కొనుగోలుదారులకు అందుబాటులో ఉండే ఇళ్లకు శ్రీకారం చుట్టారు. నగరానికి చెందిన పలు నిర్మాణ సంస్థలు అందుబాటు ధరల్లో ఇళ్లను నిర్మించడం మొదలుపెట్టాయి. ఉప్పల్, కూకట్‌పల్లి, మియాపూర్, కొంపల్లి, శామీర్‌పేట వంటి పలు ప్రాంతాల్లో రూ. 45 లక్షల్లోపు ఫ్లాట్లు కొనేవారు బోలెడుమంది ఉన్నారు. కానీ, ఈ తరహా నిర్మాణాలు చేపట్టేవారి సంఖ్య తక్కువగా ఉంది. నేటికీ హైదరాబాద్ నిర్మాణ రంగం ఐటీ ఉద్యోగుల కొనుగోళ్ల మీదే ఆధారపడి ఉంది. ఇతర నగరాలతో పోలిస్తే నగరంలో రేట్లు తక్కువగా ఉండటం. పెట్టుబడి కోణంలో ఆలోచించేవారు, స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవాలనుకునే వారు నగరం వైపు దృష్టిసారిస్తున్నారు.

## శాంతించిన బంగారం ధరలు లక్షన్నరకు చేరువలో వెండి ధర

గోల్డ్ ధరలు నేడు ఊరటనిచ్చాయి. నేడు తులం గోల్డ్ ధర రూ. 110 తగ్గింది. కిలో సిల్వర్ ధర రూ. 1000 పెరిగింది. రూ. లక్షన్నర దిశగా వెండి పరుగులు తీస్తోంది. హ్యైదరాబాద్ లో ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ. 11,117, 22 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ. 10,190 వద్ద ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 100 తగ్గింది. దీంతో రూ. 1,01,900 వద్ద అమ్ముడవుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 110 తగ్గింది.

## మూడు రోజుల్లో ముగియనున్న బీఎస్ఎన్ఎల్ సూపర్ ఆఫర్.. ప్లాన్ ఏంటో తెలుసా!

టెలికాం సంస్థలకు ప్రభుత్వ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ సాధ్యమైనంత గట్టి పోటీ ఇస్తుంది. తనకంటూ బలమైన నెట్‌వర్క్‌ను బిల్డ్ చేసుకుంటూ రోజురోజుకు యూజర్ ఫ్రెండ్లీ మారుతుంది. ఇటీవల కాలంలో బీఎస్ఎన్ఎల్ కష్టమర్లను ఆకర్షించేందుకు మార్కెట్‌లోకి సూపర్ ప్లాన్‌లను తీసుకువస్తుంది. అలా తీసుకొచ్చిన ఫ్రీడమ్ ఆఫర్ మరో మూడు రోజుల్లో ముగియనుంది. సెప్టెంబర్ 15వ తేదీ వరకు ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుంది. చూసుకోండి మరి.. ఇంతకీ ఈ ప్లాన్ బెనిఫిట్స్ ఏంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.. ఈ ప్లాన్ కొత్త సిమ్ తీసుకునేవారికి మాత్రమే అందుబాటులో ఉండనుంది. కేవలం రూ. 1 తోనే సిమ్ కొనుగోలు చేసి 30 రోజుల వ్యాలిడిటీ, ప్రతి రోజు 2జీబీ డేటా, అపరిమిత కాల్స్, ఎస్ఎంఎస్‌లను పొందవచ్చు. బీఎస్ఎన్ఎల్ ఈ ప్రత్యేక ఆఫర్‌లో తన వినియోగదారులకు అద్భుతమైన సౌకర్యాలను అందిస్తోంది. ప్రతిరోజూ హై-స్పీడ్ డేటా, అన్ని నెట్‌వర్క్‌లలో అపరిమిత వాయిస్ కాలింగ్, 100 ఉచిత %టామీ%లను ఇస్తుంది. దీనితో పాటు కస్టమర్లకు ఉచిత బీఎస్ఎన్ఎల్ ట్యూన్‌లు, రీఛార్జ్ బోనస్, %వీఎదూచీూ% యాప్ లేదా సెల్ఫ్‌కేర్ పోర్టల్ నుంచి సులభమైన యాక్టివేషన్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. కస్టమర్లు కోడ్ ఉపయోగించి ఈ ఆఫర్‌ను యాక్టివేట్ చేసుకోవచ్చు. దీని కోసం మీ మొబైల్ నుం సూచించిన షార్ట్ కోడ్‌ను డయల్ చేయాలి. అప్పుడు ఆఫర్ వెంటనే ప్రారంభమవుతుంది. ఇది మొదటి 30 రోజులు పూర్తిగా ఉచితం. సిమ్‌ను యాక్టివేట్ చేసుకోవడానికి మీరు రూ. 1 టోకెన్ ఫీజు చెల్లించాలి. 30 రోజుల ఉచిత ట్రయల్ తర్వాత మీకు నచ్చిన ఏదైనా సాధారణ బీఎస్ఎన్ఎల్ రీఛార్జ్ ప్లాన్‌ను ఎంచుకోవచ్చు. నంబర్‌ను ఉపయోగించడం కొనసాగించవచ్చు. అలాగే దీనిని మరో పద్ధతిలో కూడా యాక్టివేట్ చేయవచ్చు. ముందుగా యాప్ లేదా సెల్ఫ్‌కేర్ పోర్టల్‌లోకి లాగిన్ అయి అక్కడ నుంచి "ఫ్రీడమ్ ఆఫర్" ఎంపికను ఎంచుకోవాలి. తర్వాత రూ. 1 మాత్రమే రీఛార్జ్ చేసుకోవాలి. రీఛార్జ్ పూర్తయిన వెంటనే, 2%+దీ% డేటా, అపరిమిత కాలింగ్ సౌకర్యం మీ నంబర్‌లో వెంటనే యాక్టివేట్ అవుతుంది. ఇంకేందుకు ఆలస్యం.. మీకు బంఫర్ ఆఫర్ నచ్చితే వెంటనే బీఎస్ఎన్ఎల్‌కు షిఫ్ట్ కొట్టేయండి మరి.

## అరుదైన మైలురాయిని సాధించిన జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న రాయల్ సుందరం సంస్థ

**- 2000 సంవత్సరంలో లైసెన్స్ పొందిన సంస్థ- మోటార్, ఆరోగ్యం, ప్రయాణం, గృహ , వాణిజ్య రంగాలలో-2 కోట్లకు పైగా కస్టమర్లకు సేవలందించిన సంస్థ**

భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ రంగ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ రాయల్ సుందరం జనరల్ ఇన్సూరెన్స్ కో. లిమిటెడ్ అరుదైన మైలురాయిని సాధించింది. రక్షణ, సంరక్షణ, ఆవిష్కరణలతో కస్టమర్లకు సేవలందించడంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకుందని కంపెనీ యాజమాన్యం తెలిపింది. భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ 25 సంవత్సరాలు పూర్తి చేసుకుందని రాయల్ సుందరం జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ ప్రకటించింది. రోషన్ గుప్తా రాసిన వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 2025 11గురువారం రోజున భారత దేశంలోనే మొదటి జనరల్ ఇన్సూరెన్స్ సంస్థగా 25ఏళ్లు పూర్తి చేసుకున్నట్లు రాయల్ సుందరం వెల్లడించింది. 2000 సంవత్సరంలో లైసెన్స్ పొందిన ఈ సంస్థ.. మోటార్, ఆరోగ్యం, ప్రయాణం, గృహ , వాణిజ్య రంగాలలో 2 కోట్లకు పైగా కస్టమర్లకు సేవలందించింది. అత్యధిక క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తులలో ఒకటిగా నిలిచిందని సంస్థ పేర్కొన్నది. ఇండియా పోస్ట్, %×=జుజ% మరియు బ్యాంకులతో టై-అప్‌లు మరియు 'కస్టమర్ ఫస్ట్' దృష్టితో, ఈ మైలురాయి నమ్మకం, యాక్సెస్ చేయగల బీమాను ప్రతిబింబిస్తుందని కంపెనీ తెలిపింది. 2000 సంవత్సరంలో లైసెన్స్ పొందిన మొట్టమొదటి ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ నుండి దేశవ్యాప్తంగా లక్షలాది మందికి విశ్వసనీయ పేరుగా మారడం వరకు, రాయల్ సుందరం ప్రయాణం బీమాను సరళీకృతం చేయడం మరియు దానిని మరింత అందుబాటులోకి తీసుకురావడం పట్ల స్థిరమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. సంవత్సరాలుగా, కంపెనీ అనేక పరిశ్రమ-మొదటి చొరవలను ప్రవేశపెట్టింది, బాంకాస్యూరెన్స్ భాగస్వామ్యాలకు మార్గదర్శకత్వం వహించింది

## జీఎస్టీ రేట్ల తగ్గింపుతో ఇళ్ల డిమాండ్‌కు ఊతం: క్రెడాయ్





వివిధ రకాల ఉత్పత్తులపై జీఎస్టీ రేట్లను తగ్గించాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ద్వారా వినియోగదారుల కొనుగోలు శక్తి పెరుగుతుందని, పండుగ సీజన్‌లో నివాస ఇళ్లకు డిమాండ్ పెరుగుతుందని ప్రముఖ రియల్టర్ల సంస్థ క్రెడాయ్ తెలిపింది. ముఖ్యంగా జీఎస్టీ పన్ను రేట్లను తగ్గించడం వల్ల నిర్మాణ రంగంలో కీలకమైన పరికరాలు, ఇళ్ల నిర్మాణంలో వాడే సామగ్రి ఖర్చు తగ్గుతుంది. పండుగ సీజన్ సమయంలో తీసుకున్న ఈ నిర్ణయంతో సెంటిమెంట్ మరింత ఊపందుకునే అవకాశం ఉందని క్రెడాయ్ చైర్మన్ బొమన్ ఇరానీ అన్నారు. ఈ ఏడాది యూనియన్ బడ్జెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు తోడు, ఆర్‌బీఐ వడ్డీ రేట్లను తగ్గించడం, తాజా జీఎస్టీ శ్లాబుల తగ్గింపు వంటి వరుస పాజిటివ్ పరిణామాలు నివాస ఇళ్ల విభాగంలో గిరాకీకి దోహదపడుతుంది. ఈ ఏడాది ప్రథమార్థంలో ఇళ్ల విక్రయాలు పెరిగినప్పటికీ, ఎక్కువ సంఖ్యలో అమ్మకాలు జరగలేదు. ప్రభుత్వ తాజా నిర్ణయాలు ఇందుకు మద్దతిస్తాయని, డిమాండ్ పెరిగి ఎక్కువ ఇళ్లను విక్రయించే అవకాశం ఏర్పడుతుందని క్రెడాయ్ అధ్యక్షుడు శేఖర్ పటేల్ అభిప్రాయపడ్డారు. సింగపూర్ వేదికగా జరిగిన వార్షిక సదస్సు సందర్భంగా మరోసారి క్రెడాయ్ కీలక ప్రతిపాదనను వ్యక్తం చేసింది. ఇప్పుడున్న మార్కెట్‌ను పరిగణలోకి తీసుకుని నివాస ఇళ్ల నిర్వచనంలో ప్రభుత్వం మార్పులు చేయాలని పేర్కొంది. ప్రస్తుతం ఉన్న సరసమైన ఇళ్ల పరిమితి రూ. 45 లక్షలను పెంచాలని కోరింది. ఎందుకంటే, సరసమైన ఇళ్లపై ప్రస్తుతం 1 శాతం జీఎస్టీ ఉంది. ఆపైన ఇళ్లకు 5 శాతం జీఎస్టీ వర్తిస్తోంది. పరిమితి పెంచడం వల్ల ఎక్కువమంది ఇళ్లను కొనుగోలు చేసే వీలుంటుందని క్రెడాయ్ వెల్లడించింది.

## పెద్ద కంపెనీలకు ఐపీఓ నిబంధనలను సడలించిన సెబీ

స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ బోర్డు శుక్రవారం పలు కీలకమైన సంస్కరణలకు ఆమోదం తెలిపింది. ఐపీఓ నిబంధనలు, విదేశీ పెట్టుబడిదారులకు సరళీకృత ప్రవేశం, పబ్లిక్ ఇష్యూలలో యాంకర్ పెట్టుబడిదారుల కోసం కొత్త ఫ్రేమ్‌వర్క్ వంటి అంశాలు ఇందులో ఉన్నాయి. సెబీ చీఫ్ తుహిన్ కాంత పాండే అధ్యక్షతన జరిగిన మూడవ బోర్డు సమావేశంలో.. పెద్ద కంపెనీలకు కనీస ఐపీఓ అవసరాలను సడలించడం, కనీస పబ్లిక్ షేర్ హోల్డింగ్ నిబంధనలను తీర్చడానికి అవి గడువును పొడిగించడం వంటి నిర్ణయాలు తీసుకున్నారు. నిబంధనల సరళీకృతం కావడం మూలంగా భారత్ పెట్టుబడుల గమ్యస్థానంగా ఇన్వెస్టర్లను ఆకర్షిస్తుందని సెబీ భావిస్తోంది.

# సినిమా..

## మహేష్-రాజమౌళి సినిమాలో సరికొత్త టెక్నాలజీ..?




దిగ్గజ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. SSMB%29 అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కె.ఎల్. నారాయణ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మహేశ్ - రాజమౌళి కాంబోలో ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ని ఈ ఏడాది నవంబర్‌లో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. గ్లోబ్ ట్రాటర్‌ని పరిచయం చేయబోతున్నట్లు తెలిపింది. అయితే ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి ఒక సాలిడ్ వార్త ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ సినిమాలో రాజమౌళి బ్లూ-స్క్రీన్ టెక్నాలజీని ఉపయోగించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. మొదట ఈ సినిమా షూటింగ్‌ను కెన్యాలోని నేషనల్ పార్క్‌లలో చేయాలని చిత్రబృందం ప్లాన్ చేసుకున్న విషయం తెలిసిందే. ఇందుకోసం రాజమౌళి కూడా అక్కడి లోకేషన్‌లను జల్లెడ పట్టి వచ్చాడు. అయితే ప్రస్తుతం కెన్యాలో నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ఈ ప్లాన్ మారినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం, రాజమౌళి కెన్యాకు బదులుగా టాంజానియాలోని సెరెంగెటి అడవుల్లో షూటింగ్ చేయాలని నిర్ణయించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. మరోవైపు ఈ చిత్రంలో బ్లూ-స్క్రీన్ టెక్నాలజీని ఉపయోగించి ఆఫ్రికా అడవులను గ్రాఫిక్స్ ద్వారా రూపొందించబోతున్నట్లు సమాచారం. అయితే ఈ రెండు విషయాలపై చిత్రబృందం క్లారిటీ ఇవ్వాల్సి ఉంది.


## వెంకటరమణ నేపథ్యమంతా విశాఖ!




విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ చిత్రానికి సన్నాహాలు జరుగుతోన్న సంగతి తెలిసిందే. వెంకీ-గురూజీ మార్క్ చిత్రంగా మలుస్తున్నారు. ఫ్యామిలీ ఆడియన్స్ లో వెంకటేష్ కున్న ఇ మేజ్ ఆధారంగానే త్రివిక్రమ్ ఫ్యామిలీ ఎంటర్ టైనింగ్ కథను రాసినట్లు వినిపిస్తుంది. 'వెంకటరమణ' అనే టైటిల్ కూడా ఫిక్సైందని సమాచారం. ఈ కథ పూర్తిగా విశాఖపట్టణం నేపథ్యంలోనే సాగుతుందిట. విశాఖలో దిగుమ మధ్య తరగతి కుటుంబంలో పుట్టి పెరిగిన ఓ 50 ఏళ్ల వ్యక్తి కథగా ఆవిష్కరిస్తున్నారట. కుటుంబ అనుంబంధాల నేపథ్యానికి త్రివిక్రమ్ మార్క్ హాస్యాన్ని జోడించి సిద్దం చేసిన స్క్రిప్ట్ అని తెలిసింది. విశాఖ-అనకాపల్లి ప్రాంతాలతో తనకున్న అనుబంధాన్ని గురూజీ ఈ కథలో హైలైట్ చేయబోయ బోతున్నారట. త్రివిక్రమ్ అంటే బలమైన డైలాగులు...బంధాలు.. భావోద్వేగంతో కథను నడిపించ గల దిట్ట. ఇలాంటి కథలు రాయడం కొట్టిన పిండి. 'అతడు', ' అత్తారింటికి దారేది', 'సన్నాఫ్ సత్యమూర్తి', 'అఆ', 'అరవింద సమేత', 'అల వైకుంఠపురములో' లాంటి చిత్రాల్లో ఎమోషన్ పాతతే అయినా తనదైన ట్రీట్ మెంట్ తో రక్తి కట్టించారు. వాటిలో హాస్యం అంతే పండుతుంది. అలాంటి డైరెక్టర్ కి వెంకీ లాంటి కామెడీ టింజ్ ఉన్న నటుడు తోడైతే? ఎమోషన్ తో పాటు, హాస్యానికి ఛాన్స్ ఉంటుంది. వెంకటరమణనిఈ పాయింట్ ఆధారం గానే రాసినట్లు సన్నిహితుల సమాచారం. ఇప్పటికే ఇద్దరి కాంబినేషన్ లో 'మల్లీశ్వరి', 'నువ్వు నాకు నచ్చావ్' లాంటి సినిమాలు తెరకెక్కిన సంగతి తెలిసిందే. అయితే ఈ రెండింటికీ డైరెక్టర్ వేరైనా రైటర్ గా పనిచేసింది త్రివిక్రమ్. వెంకీ శైలి..ఇమేజ్ ఆధారంగా తయారైన కథలవి. 'మల్లీశ్వరీ' కూడా వైజాగ్ నేపథ్యంలో సాగిన చిత్రమే.

## లిప్ లాక్ సన్నివేశాలపై నిధి అగర్వాల్ క్రేజీ కామెంట్స్

కొన్ని నెలల క్రితం హీరో చిత్రంతో తెలుగు ప్రేక్షకులను అలరించిన నిధి అగర్వాల్, తాజాగా పవన్ కళ్యాణ్‌తో కలిసి 'హరిహర వీరమల్లు' చిత్రం చేసిన విషయం తెలిసిందే. ఈ చిత్రంతో తెలుగు సినిమా ప్రేక్షకులని అలరించేందుకు సిద్ధమైంది. 2022 తర్వాత నిధి నటించిన తొలి తెలుగు సినిమా హరిహర వీరమల్లు సినిమా కావడం విశేషం. ఈ సినిమాను ఏఎం రత్నం భారీ బడ్జెట్‌తో నిర్మించగా, క్రిష్ జాగర్లమూడి & జ్యోతి కృష్ణ దర్శకత్వ బాధ్యతలు నిర్వహించారు. జూలై 24న ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది. నిధి అగర్వాల్ ఈ సినిమా కోసం ఐదేళ్లు వేచిచూసింది. ప్రస్తుతం ప్రమోషన్ కార్యక్రమాల్లో యాక్టివ్‌గా పాల్గొంటోంది. ఈ చిత్రంలో తన పాత్రకు న్యాయం చేయడానికి ఆమె భరతనాట్యం, గుర్రపు స్వారీ వంటి ప్రత్యేక శిక్షణలు తీసుకుంది. సినిమాలో ఒక ముఖ్యమైన సన్నివేశం భరతనాట్య నేపథ్యంతో ఉంటుందని, అలాగే తన పాత్రలో ఊహించని ట్విస్ట్ ఉందని నిధి వెల్లడించింది. మాస్ హీరోయిన్ కావాలని ఉంది కానీ నా హద్దులు నాకు తెలుసు అంటూ నిధి ఓ స్ట్రాంగ్ స్టేట్‌మెంట్ ఇచ్చింది. ఇటీవల జరిగిన ఓ ఇంటర్వ్యూలో నిధి అగర్వాల్ మాట్లాడుతూ, తనకు మాస్ హీరోయిన్‌గా గుర్తింపు రావాలని ఉందని చెప్పింది. అయితే యాంకర్ అడిగిన ప్రశ్నకు ఆమె సూటిగా సమాధానం ఇచ్చింది.మాస్ ఇమేజ్ రావాలంటే బికినీ, లిప్‌లాక్, ఇంటిమేట్ సన్నివేశాలుచేయాల్సి ఉంటుందికదా?" అని అడగ్గా, దానికి నిధి స్పందిస్తూ.. అలాంటివి నేను చేయను. నా హద్దులు నాకు తెలుసు. నేను తల్లిదండ్రులతో కలిసి చూడలేని సన్నివేశాల్లో నటించను. అలాంటి సన్నివేశాలు చేయకపోయినా మాస్ హీరోయిన్ అవ్వొచ్చు. కష్టపడి పనిచేస్తాను, మంచి కథలు ఎంచుకోవడానికి ప్రయత్నిస్తాను అని పేర్కొంది. నిధి అగర్వాల్ 'హరిహర వీరమల్లు' కోసం ఎంతగా కష్టపడిందో సినిమా చూస్తే అర్ధమవుతుంది.




## పుష్పలో షెకావత్ రోల్
## భైరవం హీరోదా..?




లెక్కల మాస్టారు సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన పాన్ ఇండియా చిత్రం పుష్ప. అల్లు అర్జున్, రష్మిక ప్రధాన పాత్రలలో ఈ చిత్రం రెండు భాగాలుగా రూపొందింది. రెండు భాగాలు కూడా మంచి విజయాలు సాధించాయి. అయితే ఇందులో నటించిన ప్రతి ఒక్కరికి మంచి గుర్తింపు లభించింది. ఇందులో అల్లు అర్జున్ పాత్ర ఎంత హైలెట్ అయిందో పోలీస్ ఆఫీసర్ భన్వర్‌సింగ్ షెకావత్ పాత్ర కూడా అంతే క్రేజ్ దక్కించుకుంది. 'పుష్ప' క్లైమాక్స్‌లో ఎంట్రీ ఇచ్చిన షెకావత్ 'పార్టీ లేదా పుష్పా' అంటూ ఒక్క డైలాగ్‌తో అశేష ప్రేక్షకాదరణ దక్కించుకున్నాడు. ఇక పుష్ప2లో షెకావత్ పాత్రని గట్టిగానే డిసైడ్ చేశాడు సుకుమార్. తనను అవమానించి బట్టలూడదీసాడని పుష్పపై ప్రతీకారంతో అనేక చేష్టలు చేశాడు. ఎర్రచందనం దుంగలు పట్టుకునే సీన్, షెకావత్‌కి పుష్ప సారీ చెప్పే సీన్, ఆ వెంటనే పుష్ప తిరిగొచ్చి కారుతో ఢీకొట్టి స్విమ్మింగ్‌పూల్‌లో మూత్రం పోసే సీన్, చివరికి పుష్ప చేతిలో ఓడిపోయి తనని తానే ఆత్మాహుతి చేసుకునే సీన్ ఇలా ప్రతీది కూడా ఆడియన్స్‌ని ఎంతగానో అలరించాయి. అయితే భన్వర్‌సింగ్ షెకావత్ పాత్రలో మలయాళ యాక్టర్ ఫహాద్ ఫాజిల్ నటించాడు. పాత్రలో పూర్తిగా ఒదిగిపోయి అలరించాడు. అయితే అసలు ఆ పాత్ర నారా రోహిత్ చేయాల్సిందట. 'భైరవం' ప్రమోషన్లతో బిజీగా ఉన్నా నారా రోహిత్ తాజాగా ఈ విషయాన్ని రివీల్ చేశారు. ' కరోనా టైమ్‌లో నేను మీసాలతో ఉన్న ఓ ఫోటోని నాకు పంపించిన నిర్మాత ఆ ఆ రోల్ గురించి చెప్పారు. అది నాకు కూడా నచ్చడంతో ఓకే అని చెప్పా.అయితే 'పుష్ప'ని పాన్ ఇండియా లెవల్‌లో తీస్తుండటంతో అన్ని భాషల నటులు ఉండాలని అనుకుని భన్వర్‌సింగ్ షెకావత్ రోల్‌కి ఫహాద్ ఫాజిల్‌ని తీసుకున్నారని చెప్పుకొచ్చారు నారా రోహిత్. షెకావత్ పాత్రలో నారా రోహిత్ చేసి ఉంటే ఆయన ఫేట్ మారి ఉండేదని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. భైరవం చిత్రంలో నారా రోహిత్‌తో పాటు బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్ కూడా నటించారు. ఈ ముగ్గురికి మూవీ హిట్ కావడం ఎంతో అవసరం.

## స్పిరిట్ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవడం సరైనదేనా

అర్జున్ రెడ్డి సినిమాతో ఓవర్ నైట్ స్టార్ డైరెక్టర్ అనిపించుకున్న సందీప్ రెడ్డి వంగా అనూహ్యంగా వార్తల్లోకి వచ్చాడు. నిజానికి స్పిరిట్ సినిమా నుంచి దీపికా తప్పుకుందనే వార్త ముందు వెలుగులోకి వచ్చింది. దానికి దీపికా పెట్టిన కొన్ని కండిషన్స్ కారణమని కూడా అన్నారు. దీపికా పెట్టిన కండిషన్స్ నచ్చకపోవడంతో ఆమెను ప్రాజెక్టు నుంచి తప్పోమని కోరారని, దాంతో ఆమె వెళ్లిపోయిందని బయటకు తెలిసింది. అంతేకాదు, అనిమల్ సినిమాలో సెకండ్ హీరోయిన్ లాంటి పాత్రలో బోల్డ్ క్యారెక్టర్‌లో నటించిన తృప్తి డిమ్రి స్పిరిట్‌లో హీరోయిన్ అంటూ సందీప్ రెడ్డి ప్రకటించాడు. అయితే అనూహ్యంగా ఈ వార్తలు వచ్చిన తర్వాత బాలీవుడ్‌లో స్పిరిట్ ఒక ఏ రేటెడ్ సినిమా అని, ఎక్కువగా బోల్డ్ సీన్స్, లిప్ లాక్‌లు ఉండడంతోనే దీపికా నటించలేనని బయటకు వచ్చిందని బాలీవుడ్ మీడియా పోర్టల్స్‌లో ప్రచారం మొదలైంది. దీంతో ఈ విషయం మీద ఫైర్ అవుతూ సందీప్ రెడ్డి ట్వీట్ చేశాడు. సినిమా కథ చెప్పి మిమ్మల్ని సినిమాలోకి ఆహ్వానించినప్పుడే ఒక సైన్ చేయని నాన్ డిస్‌క్లోజర్ అగ్రిమెంట్‌లోకి మీరు అడుగుపెట్టినట్లే, కానీ మీరు ఒక యంగ్ యాక్టర్‌ని నాశనం చేయాలనే ఉద్దేశంతో ఆ సినిమా కథ బయటికి చెప్తున్నారని తెలిసింది. అక్కడే మీ క్యారెక్టర్ ఏంటో బయటపడుతుంది.ఇంకా ఈ ఫేక్ ఫెమినిజం ముసుగుతో ఏం చేయాలనుకుంటు న్నారు? సరే, ఈసారి కథ మొత్తం చెప్పండి, నాకు ఏమీ ఫరక్ పడదు అంటూ ఆయన రాసుకొచ్చాడు. అయితే నిజానికి దీపికా పడుకోనే గతంలో ఎప్పుడూ వివాదాల జోలికి వెళ్లలేదు. ఆమె పలువురు హీరోలతో డేటింగ్ చేస్తుందనే వార్తలు వచ్చినా సరే, వాటిని ఖండించలేదు సరికదా, తర్వాత ఒక స్టార్ హీరోని వివాహం చేసుకొని రిలేషన్‌లోకి అడుగు పెట్టింది. ఆమెను వెనకేసుకొస్తూ ఇప్పుడు బాలీవుడ్‌లో ఆర్టికల్స్ రావడంతో దాన్ని పిఆర్ స్టంట్ అంటూ సందీప్ రెడ్డి వంగాతో సహా చాలామంది అభివర్ణిస్తున్నారు.అయితే ఇక్కడ తప్పు ఎవరిది అనే ప్రస్తావన వస్తే, ఎవరిదీ అని కచ్చితంగా చెప్పలేని పరిస్థితి. ప్రాజెక్టు నుంచి బయటకు వచ్చిన వారు ఎవరూ సినిమా మీద ఇలాంటి విషపు ప్రచారాలు చేయించలేదు.




## జైలర్ 2లో విలన్ టాలీవుడ్ స్టార్ హీరోనా..?



వరుస ఫ్లాపులతో సతమతం అవుతున్న సమయంలో జైలర్ చిత్రం రజనీకాంత్‌కి కాస్త ఉపశమనం అందించింది. ఈ చిత్రం బాక్సాఫీస్‌ని షేర్ చేసి సరికొత్త రికార్డులు క్రియేట్ చేసింది. ఇప్పుడు ఈ మూవీకి సీక్వెల్‌గా జైలర్ 2 రూపొందుతుంది. దర్శకుడు నెల్సన్ అభిమానుల అంచనాలను దృష్టిలో ఉంచుకొని మరింత ఆసక్తికరంగా రూపొందిస్తున్నారు. రజనీకాంత్ ఇందులో పవర్ ఫుల్ క్యారెక్టర్ చేస్తుండగా, ఆయనతో తలపడే విలన్‌గా నాగార్జున నటించబోతున్నట్టు పలు వార్తలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ఇప్పటికే 'కూలీ' చిత్రంలో వీరిద్దరూ పోటాపోటీగా ఉండే పాత్రలను పోషిస్తున్నారు. జైలర్2 లో విలన్ పాత్ర కోసం కొన్ని పేర్లు పరిశీలించినా, నెల్సన్ దృష్టి నాగార్జునపైనే ఉంది. కూలీ చిత్రంలో సైమన్‌గా నాగార్జున అదరగొ ట్టడంతో జైలర్ 2లో నాగార్జుననే విలన్‌గా నటిస్తే బాగుంటుంది అని అనుకుంటున్నాడట. అందుకే ఇటీవల నాగార్జునను కలవడం, కథ, పాత్ర చెప్పడం జరిగిందట. అది నాగార్జునకి కూడా నచ్చడంతో ఆయన సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారని తెలుస్తోంది. 'జైలర్ 2' చిత్రానికి సంబంధించి ఇప్పటికి రెండు షెడ్యూల్స్ పూర్తవగా%ా% మూడో షెడ్యూల్ త్వరలో ప్రారంభం కానుంది. ఈ షెడ్యూల్‌లోనే రజనీకాంత్ , నాగార్జున భారీ యాక్షన్ ఎపిసోడ్ చిత్రీకరించనున్నట్టు సమాచారం.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215